1st Year Happy Work Anniversary.

షణ్ముఖ

RNI : APTEL / 2023 / 89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు

తెలుగు దినపత్రిక

Good for Health

Best for Readers

THE POWER OF RK PEN

సంపుటి : 2 సంచిక : 204 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ గురువారం 19 జూన్ 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 204 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Thursday 19 June 2025 PAGES : 8 PRICE : 3/-

## జీ7 వేదికగా ఏఐ డీప్‌ఫేక్‌లపై ప్రధాని మోదీ ఆందోళన



ఏఐ సమస్యల పరిష్కారానికి ప్రపంచస్థాయి పాలన అవశ్యమని ఉద్ఘాటన

పునరుత్పాదక ఇంధన వనరులతోనే సాంకేతికత ఆధారిత సమాజ నిర్మాణం సాధ్యమని వెల్లడి

భారత్ టెక్నాలజీని ప్రజలకు చేరువ చేసి ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసిందని వివరణ

2

## ఫాస్టాగ్ వార్షిక పాస్.. ఇదో గేమ్ ఛేంజర్ పవన్ కల్యాణ్ ట్వీట్



(షణ్ముఖ వెలుగు, అమరావతి, జూన్ 18)

జాతీయ రహదారులపై ప్రయాణించే వాహన దారులకు ఉపశమనం కలిగించేలా ఫాస్టాగ్ ఆధారిత వార్షిక పాస్‌ల వ్యవస్థను ప్రవేశపెట్టనున్నట్లు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ప్రకటించడంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. భారత రహదారి మౌలిక సదుపాయాల ప్రస్థానంలో దీన్నో గేమ్ ఛేంజర్‌గా ఆయన అభివర్ణించారు. ఈ మేరకు 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. -మిగతా 2లో

# కూటమి గెలిచాక వారిని ఊరు విడిచి వెళ్లిపోమన్నారు

### పల్నాడు జిల్లాలో జగన్ తీవ్ర ఆరోపణలు



(షణ్ముఖ వెలుగు, అమరావతి, జూన్ 18)

రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులు దారుణంగా ఉన్నాయని, పల్నాడు జిల్లా, సత్తెనపల్లి మండలం, రెంటపాళ్ల గ్రామానికి చెందిన కోర్లకుంట వెంకటేశ్వరరావు కుటుంబానికి జరిగిన అన్యాయమే దీనికి నిదర్శనమని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఆయన రెంటపాళ్లలో పర్యటించి, ఆత్మహత్యకు పాల్పడిన నాగమల్లేశ్వరరావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. అంతకుముందు నాగమల్లేశ్వరరావు విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం జగన్ మీడియాతో మాట్లాడారు.

**"పోలీసు వేధింపులతోనే ఆత్మహత్య"**

గత ఏడాది అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ రోజున రెంటపాళ్ల ఉపసర్పంచ్‌గా ఉన్న నాగమల్లేశ్వరరావుపై తెలుగుదేశం, జనసేన నాయకులు తప్పుడు ఆరోపణలు చేశారని జగన్ ఆరోపించారు. ఆ ఆరోపణలతో పోలీసులు ఆయనను పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి తీవ్రంగా అవమానించారని అన్నారు.

ఎన్నికల్లో కూటమికి అనుకూల ఫలితాలు వచ్చిన తర్వాత నాగమల్లేశ్వరరావు ఇంటిపై దాడులు చేసి, ఊరు విడిచి వెళ్లిపోవాలని, లేకపోతే రౌడీ షీట్ తెరుస్తామని స్వయంగా సీఐ బెదిరించారని ఆవేదన వ్యక్తం చేశారు."జూన్ 5వ తేదీ రాత్రి పోలీసులు నాగమల్లేశ్వరరావును వదిలిపెట్టగా, ఆయన నేరుగా గుంటూరులోని తన సోదరుడి ఇంటికి వెళ్లారు. అక్కడి నుంచి తన తండ్రి వెంకటేశ్వరరావుకు ఫోన్ చేసి, పోలీసులు తనను బెదిరించిన తీరును వివరించారు. పోలీసుల వేధింపుల వల్లే నాగమల్లేశ్వరరావు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. తండ్రి ఎంత ప్రయత్నించినా కుమారుడిని కాపాడుకోలేకపోయారు" అని జగన్ ఆవేదనగా చెప్పారు. -మిగతా 2లో

## లొంగిపోయే ప్రసక్తే లేదు - ఇరాన్ సుప్రీం లీడర్

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జూన్ 18)

తమపై దాడి చేసి ఇజ్రాయెల్ భారీ తప్పిదం చేసిందని, అందుకు శిక్ష తప్పదని ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ పేర్కొన్నారు. ఇజ్రాయెల్ దాడుల వేళ వీడియో సందేశం విడుదల చేసిన ఆయన.. ఇరాన్ లొంగిపోదనే విషయాన్ని తెలుసుకోవా



లన్నారు. ట్రంప్ హెచ్చరికలను ఉద్దేశిస్తూ.. అటువంటి బెదిరింపులకు భయపడమనే విషయం ఇరాన్ చరిత్ర తెలిసిన వారికి అర్థమవుతుందన్నారు. అంతేకాదు అమెరికా సైన్యం జోక్యం చేసుకుంటే కోలుకోలేని నష్టం ఉంటుందన్న విషయం అమెరికన్లు తెలుసుకోవాలన్నారు.

**విస్తృత యుద్ధమే..! :** ఇజ్రాయెల్‌తో కొనసాగుతున్న పోరులో అమెరికా జోక్యం చేసుకుంటే అది పశ్చిమాసియాలో విస్తృత యుద్ధానికి దారితీస్తుందని ఇరాన్ విదేశాంగశాఖ అధికార ప్రతినిధి కూడా హెచ్చరించారు. ఘర్షణల -మిగతా 2లో

## జగన్ పర్యటనలో రెచ్చిపోయిన వైకాపా కార్యకర్తలు.. పోలీసు ఆదేశాలు బేఖాతరు

### కొర్రపాడు వద్ద పోలీసులతో వైకాపా శ్రేణుల ఘర్షణ

(షణ్ముఖ వెలుగు, అమరావతి, జూన్ 18)

పల్నాడు: మాజీ సీఎం జగన్ పల్నాడు జిల్లా రెంటపాళ్ల పర్యటన వేళ వైకాపా కార్యకర్తలు రెచ్చిపోయారు. అనుచిత వ్యాఖ్యలతో కూడిన పోస్టర్లను ప్రదర్శించారు. అడుగడుగునా నిబంధనలు ఉల్లంఘిస్తూ పర్యటన కొనసాగింది. రెంటపాళ్లలో గతేడాది వైకాపా ఉపసర్పంచి నాగమల్లేశ్వరరావు బెట్టింగ్‌ల్లో అప్పులపాలై -మిగతా 2లో



## వాంగ్మూలాల రూపంలో సాక్ష్యాలు

(షణ్ముఖ వెలుగు, అమరావతి, జూన్ 18)

ఫోన్ అక్రమ ట్యాపింగ్ కేసులో బాధితులు ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) ముందు వరుస కడుతున్నారు. 2023 శాసనసభ ఎన్నికల సమయంలో ప్రతిపక్ష నేతలు, వ్యాపారులు, జర్నలిస్టుల ఫోన్లను స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్(ఎస్ఐబీ) మాజీ ఓఎస్డీ ప్రభాకర్‌రావు బృందం అక్రమంగా ట్యాప్ చేసినట్లు సిట్ గుర్తించిన నేపథ్యంలో వాంగ్మూలాల నమోదు ప్రక్రియ ఊపందుకొంది. మొత్తం 618 మంది బాధితులతో కూడిన జాబితాను సిద్ధం చేసిన సిట్.. సాక్షులుగా వారి వాంగ్మూలాలను రెండు రోజులుగా నమోదు చేస్తోంది. ఈ క్రమంలోనే పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ -మిగతా 2లో



## ఇండియా కూటమిలోనే ఉంటాం: అఖిలేశ్ యాదవ్

(షణ్ముఖ వెలుగు, అమరావతి, జూన్ 18)

ఇండియా కూటమి చెక్కు చెదరలేదని, 2027లో జరిగే యూపీ శాసనసభ ఎన్నికల్లో తమ పార్టీ ఆ కూటమి భాగస్వామిగానే పోటీ చేస్తుందని సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ మంగళవారం వెల్లడించారు. వచ్చే ఏడాది ప్రారంభంలో రాష్ట్రంలో జరగాల్సివున్న పంచాయతీ ఎన్నికల కోసం తమ పార్టీ పూర్తి సంసిద్ధత కలిగి వుందని ఆయన అన్నారు. "ఎవరో ఇచ్చిన ప్రకటనలపై నేను వ్యాఖ్యానించను. మా ఇండియా కూటమి చెక్కు చెదరకుండా ఉంది. ఎవరైనా దీన్ని వదిలి వెళ్లాలనుకుంటే వారు వదిలి వెళ్ల వచ్చు" అని ఆయన విలేకరులతో మాట్లాడుతూ అన్నారు. ఇండియా కూటమి భాగస్వామ్య పక్షంగానే తదుపరి ఎన్నికల్లో పోటీ చేస్తామని ఆయన స్పష్టం చేశారు. యూపీలో 2024 నాటి లోక్‌సభ ఎన్నికల్లో ప్రతిపక్ష కూటమి అద్భుత పనితనం చూపిన నేపథ్యంలో అఖిలేశ్ ప్రకటన ప్రాధాన్యత సంతరించుకుంది. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, ఉపముఖ్యమంత్రి కేశవ్ ప్రసాద్ మౌర్యల మధ్య సాగుతున్న అంతర్గత విభేదాలను ప్రస్తావిస్తూ "డబల్ ఇంజన్ ప్రభుత్వంలో రెండు బోగీలు ఒకదానితో మరొకటి ఢీ కొంటున్నాయి" అని ఆయన అన్నారు. -మిగతా 2లో



## మామిడి, పొగాకు, కోకో పంటల మద్దతు ధరలపై సీఎం చంద్రబాబు సమీక్ష

(షణ్ముఖ వెలుగు, అమరావతి, జూన్ 18)

పొగాకు, మామిడి తదితర పంట ఉత్పత్తులకు సంబంధించి నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా రైతులకు అండగా నిలవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబుస్పష్టం చేశారు. పంట ఉత్పత్తులను వాణిజ్య కోణంలోనే చూడాలని, వీలైనంత మెరుగైన



ధర వచ్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. హెచ్డీ బర్లీ పొగాకు కొనుగోళ్లలో వేగం పెంచాలని సీఎం ఆదేశించారు. మామిడి, పొగాకు, కోకో పంటల మద్దతు ధరతో పాటు వివిధ అంశాలపై సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. మిగిలిన 53 మిలియన్ కేజీల హెచ్డీ బర్లి పొగాకును త్వరగా కొనుగోలు చేయాలని ఆదేశించారు. ఇందులో 33 మిలియన్ కేజీల పొగాకును 24 కంపెనీల ద్వారా కొనుగోలు చేసేలా చర్యలు తీసుకున్నట్టు అధికారులు వివరించారు. మరో 20 మిలియన్ కేజీల పొగాకును ఏపీ మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలుకు ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు.పామ్ ఆయిల్‌పై సుంకం తగ్గింపు, మ్యాంగో పల్ప్‌పై జీఎస్టీని 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గించే అంశంపై ఇప్పటికే కేంద్రంతో మాట్లాడానని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. దీనిపై అధికారులు సంబంధిత కేంద్ర ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. మామిడి పంటకు సంబంధించి పంట ప్రణాళికపై రైతులకు -మిగతా 2లో

## భారత్-పాక్ ఒప్పందంలో మీ ప్రమేయం లేదు: ట్రంప్‌తో మోదీ స్పష్టం

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జూన్ 18)

భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలను తామే ఆపామంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల పదేపదే చాటుకున్న సంగతి తెలిసిందే. దీనిపై తీవ్ర చర్చే నడిచింది. ట్రంప్ ప్రకటనపై స్పష్టతనివ్వాలని అటు ప్రతిపక్షాలు కూడా డిమాండ్ చేశాయి. ఈక్రమంలోనే ప్రధానమంత్రి నరేంద్రమోదీ తొలిసారిగా దీనిపై స్పందించారు. భారత్-పాక్ మధ్య ఒప్పందం విషయంలో అమెరికా ప్రమేయం లేదని తేల్చిచెప్పారు. ఈ విషయాన్ని అగ్రరాజ్య అధ్యక్షుడికి స్పష్టంగా చెప్పినట్లు కేంద్ర విదేశాంగశాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ వెల్లడించారు."జీ7 శిఖరాగ్ర సదస్సు అనుబంధంగా ప్రధాని మోదీ-ట్రంప్ మధ్య ద్వైపాక్షిక భేటీ జరగాల్సి ఉంది. అయితే, అమెరికా అధ్యక్షుడు ముందుగానే వెళ్లిపోవడంతో వీరు సమావేశం కాలేకపోయారు. అనంతరం వీరిద్దరూ 35 నిమిషాల పాటు ఫోన్‌లో మాట్లాడుకున్నారు. ఏప్రిల్ 22న పహల్గాం ఉగ్రదాడి తర్వాత ట్రంప్.. మోదీకి ఫోన్ చేసి సంతాపం తెలియజేశారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా చేసే పోరాటంలో అండగా ఉంటామన్నారు. ఆ తర్వాత నుంచి నుంచి వీరిద్దరూ మాట్లాడుకోవడం మళ్లీ ఇప్పుడే. కాబట్టి.. -మిగతా 2లో



## కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి చిరాగ్ పాశ్వాన్‌తో మంత్రి లోకేశ్ భేటీ

### కేంద్రమంత్రి పాశ్వాన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన లోకేశ్

### 'యువగళం' పుస్తకాన్ని చిరాగ్ పాశ్వాన్‌కు అందించిన లోకేశ్

(షణ్ముఖ వెలుగు, అమరావతి, జూన్ 18)

పండ్లతోటల అభివృద్ధికి అన్నివిధాల అనుకూలమైన వాతావరణం కలిగిన రాయలసీమను హార్టికల్చర్ హబ్ గా తీర్చిదిద్దేందుకు సహకారం అందించాలని కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రి చిరాగ్ పాశ్వాన్ కు మంత్రి నారా లోకేశ్ విజ్ఞప్తి చేశారు. కేంద్రమంత్రి చిరాగ్ పాశ్వాన్ తో మంత్రి లోకేశ్ న్యూఢిల్లీలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... రాయలసీమలో రైతులు మామిడి, అరటి, టమోటా, బత్తాయి, దానిమ్మ, డేట్స్ వంటి పండ్ల తోటలను పెద్దఎత్తున సాగు చేస్తున్నారు. అయితే, పంట చేతికొచ్చే సమయంలో గిట్టుబాటు ధర లభించక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. యువగళం పాదయాత్ర సందర్భంగా వారి కష్టాలను ప్రత్యక్షంగా చూశాను. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు ద్వారా అక్కడి రైతులకు మెరుగైన రేట్లు లభించి ఆదాయం పెరిగే అవకాశం ఉంది. రాయలసీమలో ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో పెట్టుబడులకు సహకరించాలని లోకేశ్ కోరారు.

దీనికి కేంద్రమంత్రి చిరాగ్ పాశ్వాన్ స్పందిస్తూ... -మిగతా 2లో



# జీ7 వేదికగా ఏఐ డీప్‌ఫేక్‌లపై ప్రధాని మోదీ ఆందోళన

(షణ్ముఖ వెలుగు,ఢిలీ,జూన్ 18)

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) పరిజ్ఞానం వల్ల తలెత్తుతున్న సవాళ్లు, ముఖ్యంగా డీప్‌ఫేక్‌ల వ్యాప్తిపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కెనడాలోని ఆల్‌బెర్టాలో జరుగుతున్న జీ7 దేశాల శిఖరాగ్ర సదస్సులో ఆయన మాట్లాడుతూ, ఏఐ ద్వారా రూపొందించే కంటెంట్‌కు తప్పనిసరిగా వాటర్‌మార్కింగ్ ఉండాలని లేదా అది ఏఐ సృష్టించినదనే స్పష్టమైన ప్రకటన ఉండాలని అభిప్రాయపడ్డారు. సమాజంపై ఏఐ చూపిస్తున్న ప్రభావం గురించి ప్రస్తావిస్తూ, ఈ సాంకేతికతకు సంబంధించిన సమస్యలను తగ్గించడానికి ప్రపంచవ్యాప్తంగా సమగ్రమైన పాలనా వ్యవస్థ అవసరమని ప్రధాని మోదీ సూచించారు. ప్రస్తుత యుగం ఏఐదే అయినప్పటికీ, సాంకేతికతతో కూడిన వ్యవస్థలను సురక్షితంగా కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని ఆయన నొక్కిచెప్పారు. డీప్‌ఫేక్ కంటెంట్ వల్ల తలెత్తే ప్రమాదాలను తగ్గించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు.

ప్రజలకు అందుబాటు ధరల్లో, నమ్మకమైన, స్థిరమైన సాంకేతిక వ్యవస్థలను అందించడమే భారత్ ప్రధాన లక్ష్యమని మోదీ స్పష్టం చేశారు. సాంకేతిక పరిజ్ఞానం ప్రజలకు ప్రయోజనం చేకూర్చినప్పుడే దానికి నిజమైన విలువ ఉంటుందని ప్రధాని వ్యాఖ్యానించారు. ఈ విషయంలో ఏ దేశాన్ని కూడా వెనుకబడనివ్వకూడదని ఆయన అన్నారు.

భారత్ తన సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రజాస్వామ్యబద్ధం చేసిందని, తద్వారా ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేయడంతో పాటు, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ద్వారా సామాన్య ప్రజలను కూడా శక్తివంతం చేసిందని ఆయన వివరించారు. ఈ సందర్భంగా సమగ్రమైన, సామర్థ్యవంతమైన, బాధ్యతాయుతమైన ఏఐ వ్యవస్థ ఆవశ్యకతను ఆయన నొక్కి చెప్పారు.

# కూటమి గెలిచాక వారిని ఊరు విడిచి వెళ్లిపోమన్నారు

**“రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోంది”**

రాష్ట్రంలో అభివృద్ధి గానీ, సంక్షేమం గానీ కనిపించడం లేదని, కేవలం ‘రెడ్ బుక్ రాజ్యాంగం’ మాత్రమే అమలవుతోందని జగన్ విమర్శించారు. “రాష్ట్రంలో దారుణమైన పరిస్థితులు ఉన్నాయనడానికి ఈ ఆంక్షలే నిదర్శనం. ఎన్నికల ఫలితాల సమయంలో తమకు అనుకూలమైన పోలీసు అధికారులను నియమించుకుని, కూటమిని గెలిపించుకోవడానికి అనేక అన్యాయాలకు పాల్పడ్డారు. ఈ విషయం ఈ ప్రాంత ప్రజలందరికీ తెలుసు” అని అన్నారు.

నాగమల్లేశ్వరరావు ఇంటిపై దాడి చేసిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ఆయన తండ్రి వెంకటేశ్వరరావు ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోలేదని జగన్ ఆరోపించారు. “నాగమల్లేశ్వరరావును బెదిరించిన ఆ సీఐపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకున్నారు? భార్య, కుమార్తె ఉన్న నాగమల్లేశ్వరరావు కుటుంబానికి చంద్రబాబు ఏం సమాధానం చెబుతారు? ఘటన జరిగి ఏడాది గడిచినా ఆ కుటుంబం ఇంకా శోకంలోనే ఉంది” అని జగన్ ప్రశ్నించారు.

ఇదే నియోజకవర్గంలో లక్ష్మీనారాయణ అనే మరో వైఎస్సార్‌సీపీ కార్యకర్త కూడా పోలీసుల వేధింపులు భరించలేక పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడని, ప్రస్తుతం ఆయన చావుబతుకుల మధ్య ఉన్నాడని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు.

# వాంగ్మూలాల రూపంలో సాక్ష్యాలు

మంగళవారం జూబ్లీహిల్స్ ఏసీపీ కార్యాలయంలోని సిట్‌కు వాంగ్మూలమిచ్చారు. ఎన్నికల సమయంలో తనకు ఎదురైన అనుభవాలను దర్యాప్తు అధికారులకు వివరించారు. తనతోపాటు కుటుంబసభ్యులు, సన్నిహితుల ఫోన్ నంబర్లపై నిఘా ఉంచిన ప్రభాకర్‌రావు బృందం.. క్షేత్రస్థాయిలో తమను ఎలా ఇబ్బందులకు గురిచేసిందో వాంగ్మూలం ద్వారా వెల్లడించినట్లు సమాచారం.

**పార్టీల కార్యాలయాల్లో పనిచేసే ఉద్యోగులపైనా నిఘా..**

శాసనసభ ఎన్నికల సమయంలో కాంగ్రెస్, భాజపా అగ్రనేతలతోపాటు ఆయా పార్టీల రాష్ట్ర కార్యాలయాల్లో పనిచేసే ఉద్యోగులపైనా ప్రభాకర్‌రావు బృందం అక్రమంగా నిఘా ఉంచినట్లు సిట్ గుర్తించింది. ఈ నేపథ్యంలో గాంధీభవన్, డా.శ్యామా ప్రసాద్ ముఖర్జీ భవన్‌లోని పలువురు ఉద్యోగుల వాంగ్మూలాలను నమోదు చేస్తోంది. గాంధీభవన్ సీపీఆర్వో హరి, ఎకౌంటెంట్ ప్రతాప్‌రెడ్డి, వార్‌రూం ఇన్‌ఛార్జి విజయభాస్కర్ ఫోన్లు ట్యాప్ అయ్యాయని మంగళవారం వారి వాంగ్మూలాలను నమోదు చేసింది. భాజపా కార్యాలయంలోని ఉద్యోగులను త్వరలో పిలవనుంది. భాజపా నేత ప్రేమేందర్‌రెడ్డి ఫోన్ సైతం ట్యాప్ అయిందని ఆయననూ విచారణకు పిలిచారు. వాంగ్మూలం ఇచ్చేందుకు రావాలంటూ భాజపా మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌ను సిట్ కోరింది. ముందస్తు కార్యక్రమాల దృష్ట్యా ఈ నెల 22న వస్తానని ఆయన సమాచారమిచ్చినట్లు తెలిసింది. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, మాజీ ఎంపీ

## మొదటిపేజీ తరువాయి

జితేందర్‌రెడ్డి కుటుంబసభ్యుల వ్యాపార సంస్థల్లోని ఉద్యోగుల ఫోన్లు ట్యాప్ అయ్యాయని... వారినీ విచారణకు పిలవాలని సిట్ నిర్ణయించినట్లు సమాచారం.

**సీఎం కుటుంబసభ్యుల వాంగ్మూలాల నమోదుకూ అవకాశం**

అప్పటి ఎన్నికల సమయంలో పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న రేవంత్‌రెడ్డి కాల్ డిటెయిల్ రికార్డ్(సీడీఆర్)ను అక్రమంగా విశ్లేషించడంతోపాటు ఆయన కుటుంబసభ్యులు, సన్నిహితులు, డ్రైవర్లు, ఇంటి పనిమనుషుల ఫోన్లను ట్యాప్ చేశారని సిట్ గుర్తించింది. కామారెడ్డి ఎన్నికపై ప్రత్యేకంగా ‘పోల్-2023’ పేరిట వాట్సప్ గ్రూప్ ఏర్పాటు చేసి.. నిందితుడు మేకల తిరుపతన్న పర్యవేక్షణలోని బృందం ఎప్పటికప్పుడు విషయాలు చేరవేసుకుంటూ రేవంత్‌రెడ్డి సోదరులతోపాటు సన్నిహితులను లక్ష్యంగా చేసుకున్నారని దర్యాప్తులో తేలినట్లు సమాచారం. ఇందుకు సంబంధించి ఇప్పటికే ఆధారాలు సేకరించిన సిట్.. వీరి వాంగ్మూలాలనూ నమోదు చేసే అవకాశం కనిపిస్తోంది.

# జగన్ పర్యటనలో రెచ్చిపోయిన వైకాపా కార్యకర్తలు.. పోలీసు ఆదేశాలు బేఖాతరు

ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అతని విగ్రహావిష్కరణకు జగన్ విచ్చేశారు. షెడ్యూల్ ప్రకారం ఉదయం 11 గంటలకే రెంటపాళ్ల చేరుకొని విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొనాల్సి ఉంది. కానీ, పల్నాడు జిల్లా పోలీసులు జగన్ ర్యాలీకి ఎలాంటి అనుమతి ఇవ్వలేదు. కాన్వాయ్‌లో 3 వాహనాలకు, 100 మందికి మాత్రమే అనుమతిస్తూ పోలీసులు ఆదేశాలు జారీ చేశారు. జగన్ తాడేపల్లి నివాసం నుంచి రోడ్డు మార్గంలోనే రెంటపాళ్ల బయల్దేరారు.

గుంటూరు, సత్తెనపల్లితో పాటు మార్గ మధ్యలోని వివిధ ప్రాంతాల్లో వైకాపా నాయకులు భారీ సంఖ్యలో వాహనాలతో హడావుడి చేశారు. పోలీసుల ఆదేశాలను బేఖాతరు చేస్తూ బలప్రదర్శనకు దిగారు. ఉదయం 11 గంటలకు రెంటపాళ్ల చేరుకోవాల్సిన జగన్ సాయంత్రం 5గంటలకు వచ్చారు. దారి పొడవునా అనుచిత వ్యాఖ్యలతో కూడిన పోస్టర్లు ప్రదర్శిస్తూ ఆ పార్టీ కార్యకర్తలు హల్‌చల్ చేశారు. గుంటూరు నుంచి రెంటపాళ్ల వరకు దారి పొడవునా వాహనదారులకు ఇబ్బంది కలిగిస్తూ ర్యాలీ నిర్వహించారు. పోలీసులు పెద్ద ఎత్తున బందోస్తు ఏర్పాటు చేసినప్పటికీ.. వైకాపా నాయకులు భారీగా జన సమీకరణ చేసి హంగామా చేశారు.

సత్తెనపల్లిలో నిబంధనలకు విరుద్ధంగా ర్యాలీ

**రెచ్చిపోయిన అంబటి సోదరులు..**

జగన్ పర్యటనలో మాజీ మంత్రి అంబటి రాంబాబు, అంబటి మురళి రెచ్చిపోయారు. గుంటూరు జిల్లా కొర్రపాడు వద్ద పోలీసులు రోడ్డుకు అడ్డంగా పెట్టిన బారికేడ్‌లను తోసిపడేశారు. అడ్డుకున్న పోలీసులపై అంబటి సోదరులు దౌర్జన్యం చేసి మరీ వైకాపా కార్యకర్తలను ముందుకు పంపించారు.

**వేర్వేరు చోట్ల ఇద్దరి మృతి**

జగన్ రెంటపాళ్ల పర్యటన ఇద్దరు మృతి చెందారు. గుంటూరు జిల్లా ఏటుకూరు సమీపంలోని లాల్‌పురం హైవేపై జగన్ కాన్వాయ్ వెంట ఉన్న నేతల వాహనం ఢీకొట్టడంతో సింగయ్య(53)కు తీవ్రగాయాలయ్యాయి. బాధితుడిని వైకాపా కార్యకర్తలు రోడ్డు పక్కన పడేసి వెళ్లిపోయారు. స్థానికులు స్పందించి గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ అతడు మృతిచెందాడు. పల్నాడు జిల్లా సత్తెనపల్లిలో యువకుడు మృతి చెందాడు. ర్యాలీలో సత్తెనపల్లి గడియారం స్తంభం వద్ద జరిగిన తోపులాటలో సత్తెనపల్లి ఆటోనగర్‌కు చెందిన పాపసాని జయవర్ధన్‌రెడ్డి (30) సొమ్మసిల్లి పడిపోయాడు. వెంటనే అతన్ని స్థానిక ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు ధ్రువీకరించారు.

# భారత్-పాక్ ఒప్పందంలో మీ ప్రమేయం లేదు: ట్రంప్‌తో మోదీ స్పష్టం

‘ఆపరేషన్ సిందూర్ వివరాలను ప్రధాని మోదీ అమెరికా అధ్యక్షుడికి వివరించారు” అని మిస్రీ తెలిపారు.“పహల్గాం, ఆపరేషన్ సిందూర్ పరిణామాల సమయంలో భారత్-అమెరికా మధ్య ఏ స్థాయిలోనూ వాణిజ్య ఒప్పందం గురించి చర్చలు జరగలేదు. భారత్-పాకిస్థాన్ మధ్య అమెరికా మధ్యవర్తిత్వానికి అంశంపైనా చర్చలు కూడా జరగలేదు. కాల్పుల విరమణ ఒప్పందానికి సంబంధించి భారత్-పాక్ మధ్య మిలిటరీ స్థాయి చర్చలు జరిగాయి. పాక్ అభ్యర్థన మేరకే ‘ఆపరేషన్ సిందూర్’ను నిలిపివేశాం. ఇప్పుడు, ఎప్పుడూ.. భారత్ ఇతరుల మధ్యవర్తిత్వాన్ని అంగీకరించబోదనే విషయాన్ని అమెరికా అధ్యక్షుడికి మోదీ స్పష్టంగా చెప్పారు. ఈ విషయంపై భారత్‌లో పూర్తి రాజకీయ ఏకాభిప్రాయం ఉంది” అని మిస్రీ వివరించారు.

ఇక కెనడా నుంచి తిరిగివెళ్తుండగా అమెరికా రావాలని ట్రంప్.. మోదీని ఆహ్వానించినట్లు మిస్రీ తెలిపారు. అయితే, ముందస్తు షెడ్యూల్ కారణంగా తాను రాలేనని భారత ప్రధాని వివరించినట్లు పేర్కొన్నారు. త్వరలోనే ద్వైపాక్షికంగా భేటీ కావాలని ఇరు దేశాధినేతలు నిర్ణయించినట్లు చెప్పారు. “భారత్‌లో జరిగే క్వాడ్ తదుపరి సమావేశం కోసం ట్రంప్‌ను మోదీ ఆహ్వానించారు. దీన్ని అంగీకరించిన అమెరికా అధ్యక్షుడు.. భారత్‌లో పర్యటించేందుకు ఉత్సుకతతో ఉన్నానని తెలిపారు” అని మిస్రీ వెల్లడించారు.

# కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి చిరాగ్ పాశ్వాన్‌తో మంత్రి లోకేశ్ భేటీ

ఏపీలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమ అభివృద్ధికి పూర్తిస్థాయి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. తిరుపతి ట్రిపుల్ ఐటీలో ఫుడ్ ప్రాసెసింగ్ ఇంక్యుబేషన్ సెంటర్ ప్రారంభోత్సవానికి తాను ఏపీకి వస్తున్నట్లు తెలిపారు. జులై 11, 12 తేదీల్లో రాయలసీమ పర్యటనకు వస్తున్నానని పాశ్వాన్ చెప్పారు.

లోకేశ్‌ను కూడా ఆహ్వానించిన మంత్రి పాశ్వాన్.. క్షేత్ర స్థాయిలో పర్యటించి ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల ఏర్పాటుకు గల అవకాశాలపై అధ్యయనం చేద్దామన్నారు. అన్నదాతలకు మేలు చేసేందుకు మోదీజీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. ‘యువగళం’ పాదయాత్ర అనుభవాలతో రూపొందించిన యువగళం పుస్తకాన్ని లోకేశ్... చిరాగ్ పాశ్వాన్ కు అందించారు.

# ఫాస్టాగ్ వార్షిక పాస్.. ఇదో గేమ్ ఛేంజర్ పవన్ కల్యాణ్ ట్వీట్

ఈ నిర్ణయంతో ఫాస్టాగ్ వార్షిక పాస్ తీసుకురావాలన్న ప్రయాణికుల దీర్ఘకాలిక డిమాండ్‌కు పరిష్కారం లభించినట్లవుతుందని పేర్కొన్నారు. టోల్ చెల్లింపులను సరళీకృతం చేస్తూ.. ప్రయాణ ఖర్చులను గణనీయంగా తగ్గించడం ద్వారా ప్రైవేటు వాహన యజమానులకు ఉపశమనం కలిగించేలా ఫాస్టాగ్ ఆధారిత వార్షిక పాస్‌లను అమలులోకి తీసుకొస్తున్నందుకు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రూ.3వేల వార్షిక పాస్‌తో వాహనదారులకు ఆర్థిక ఉపశమనం కలగడం మాత్రమే కాదు.. దేశ వ్యాప్తంగా సున్నితమైన, వేగవంతమైన, వివాద రహిత హైవే ప్రయాణం సాకారమవుతుందన్నారు. దీని ద్వారా టోల్ ప్లాజాల సమీపంలో నివసిస్తూ రెగ్యులర్‌గా ప్రయాణించే వారికి ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. వారికి సమయంతో పాటు భారం కూడా తగ్గుతుందన్నారు. ఫాస్టాగ్ ఆధారిత వార్షిక పాస్‌లను ఆగస్టు 15 నుంచి అందుబాటులోకి తీసుకురానున్నట్లు కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ప్రకటించిన విషయం తెలిసిందే. రూ.3 వేలు చెల్లించి ఈ పాస్ తీసుకోవాల్సి ఉంటుందని ఆయన ‘ఎక్స్’లో చేసిన పోస్టును డిప్యూటీ సీఎం కార్యాలయం రీట్వీట్ చేస్తూ పైవిధంగా స్పందించింది. (అయితే కార్లు, జీపులు, వ్యాన్లు వంటి నాన్- కమర్షియల్ వాహనాలకు వర్తించేలా కేంద్రం ప్రకటించిన ఈ పాస్‌కు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియరాలేదు. పలు నిబంధనలు ఉండే అవకాశముంది.)

# ఇండియా కూటమిలోనే ఉంటాం: అఖిలేశ్ యాదవ్

పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించడం కోసం రాష్ట్రంలోని 52 వేల పంచాయతీల సంఖ్యను పెంచి ప్రతిపక్ష ఓట్లను చెల్లా చెదురు చేయాలని భాజపా కుట్ర పన్నుతోందని ఆయన ఆరోపించారు.

బిహార్ ఎన్నికలకు సమాయత్తమవుతున్న ‘ఇండియా’

బిహార్ ఎన్నికలకు “ఇండియా” కూటమి సమాయత్తమవుతోంది. అక్టోబరు - నవంబరులో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల కోసం ఈ కూటమిలోని పార్టీలు సంయుక్త వ్యూహాన్ని సిద్ధం చేసుకుంటున్నాయి. మరో నెల రోజుల్లోగా రాష్ట్రంలోని 243 అసెంబ్లీ సీట్ల పంపకాల ప్రక్రియను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఈ అంశంపై ఇండియా కూటమిలోని పార్టీల నడుమ ఇప్పటికే చర్చలు మొదలయ్యాయి.

# మామిడి, పొగాకు, కోకో పంటల మద్దతు ధరలపై సీఎం చంద్రబాబు సమీక్ష

ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలన్నారు. పండించిన పంటకు సరైన ధర దక్కాలంటే.. ఆ పంటకు మార్కెట్‌లో ఎలాంటి డిమాండ్ ఉందనే సమాచారం రైతులకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం మామిడికి కిలోకు 4 రూపాయల చొప్పున అదనంగా మద్దతు ధర ఇస్తున్నామని.. ప్రాసెసింగ్ యూనిట్లు 8 రూపాయలకి తగ్గకుండా కొనుగోలు చేసేలా చూడాలని అధికారులకు సూచించారు. రైతులకు నష్టం రాకుండా ప్రభుత్వం ఆదుకుంటుందని ముఖ్యమంత్రి తేల్చిచెప్పారు.

# లొంగిపోయే ప్రసక్తే లేదు

నేపథ్యంలో తొలిసారి స్పందించిన ఆయన.. తమపై దాడులకు దీటుగా స్పందిస్తామన్నారు.

ఇరాన్ సుప్రీం లీడర్‌ను ఉద్దేశిస్తూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. ఖమేనీ ఎక్కడ దాక్కున్నారో తమకు తెలుసని.. ఆయన సురక్షితంగా ఉన్నారని చెప్పారు. అయితే, ప్రస్తుతానికి ఆయన్ను చంపాలనుకోవడం లేదన్నారు. ఇరాన్ బేషరతుగా లొంగిపోవాలని, లేదంటే పరిస్థితులు తీవ్రంగా మారుతాయని ట్రంప్ హెచ్చరించిన నేపథ్యంలో ఖమేనీ ఈ విధంగా స్పందించారు.

# యోగాంధ్ర వేడుకలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 18)

యోగాంధ్ర 11 ఇంటర్నేషనల్ డే ఆఫ్ యోగా మాసోత్సవాలు 21.05.2025 నుంచి ఈ నెల 21వ తేదీ వరకు నిర్వహించనున్నారు. మెప్మా సంఘ సభ్యులను, వారి కుటుంబ సభ్యులను యోగా లో భాగస్వామ్యం చేయడం, ప్రతి రిసోర్స్ పర్సన్ 100 మంది స్లమ్ సమాఖ్య సభ్యులను 20.06.2025న యోగా కార్యక్రమానికి హాజరు కానున్నారు. యోగంద్ర కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ , మేజిస్ట్రేట్, ప్రకాశం జిల్లా వారు, మంత్రి వారు, జిల్లా అధికారులు, రాష్ట్ర అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొంటారు. జిల్లా కలెక్టర్, మేజిస్ట్రేట్, ప్రకాశం జిల్లా వారి ఆదేశాల మేరకు ఒంగోలులో జూన్ 20వ తేది ఉదయం 6 గంటలకు మినీ స్టేడియం, ఒంగోలు నందు కలెక్టర్, జిల్లా అధికారులు, రాష్ట్ర అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధుల సమక్షంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే “యోగా దినోత్సవం” విజయవంతం చేయాలని శ్రీయుత ప్రాజెక్ట్ డైరెక్టర్, మెప్మా, ప్రకాశం వారు తెలియచేశారు.

యోగాంధ్ర-2025 కార్యక్రమంనకు ఇప్పటివరకు మెప్మా సిబ్బంది రిజిస్ట్రేషన్ ప్రక్రియ, ట్రైనర్ రిజిస్ట్రేషన్ మరియు వాలంటీర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను దిగ్విజయంగా పూర్తి చేసినందుకు అభినందనలు తెలుపుతూ ఈ నెల 20వ తేదీన జరుగు “యోగా దినోత్సవం” ను రాష్ట్ర వ్యాప్తంగా విజయపథంలో నిలపాలని తెలిపారు. మెప్మా రిసోర్స్ పర్సన్ లు ప్రతి ఒక్కరు 100 మంది స్లమ్ సమాఖ్య సభ్యులకు సంభందించిన డేటాను సమర్పించటం జరిగినదని, వారందరూ విధిగా యోగాలో ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేయాలనే ఉద్దేశ్యంతో 20.06.2025న ప్రతి రిసోర్స్ పర్సన్ వారి పరిధిలోని సంఘ సభ్యులు అందరూ హాజరగు విధముగా చర్యలు గైకొని “యోగా దినోత్సవం” ను పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని 18.06.2025 న మెప్మా కార్యాలయము, ఒంగోలు నందు రిసోర్స్ పర్సన్ లకు పట్టణ సమాఖ్యల వారిగా సమీక్షా సమావేశము నిర్వహించి ఆదేశాలు జారీచేసారు. సదరు కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లు, నిర్వహణ గురించి మెప్మా సిబ్బందికి తీసుకోవాల్సిన చర్యల పై దిశ - నిర్దేశం గురించి చర్చించడం జరిగింది. అలాగే యోగా అనేది మన జీవితంలో ప్రతి రోజూ ఒక భాగంగా చేసుకుంటే అందరూ ఆరోగ్యంగా జీవించడానికి దోహదపడుతుందని తెలిపారు. అందరూ వారి కుటుంబ సభ్యులతో కలిసి యోగా ప్రతి రోజు సాధన చేయాలని మెప్మా కార్యాలయము నందు ఒంగోలులోని పట్టణ సమాఖ్యల వారిగా రిసోర్స్ పర్సన్ లకు సమీక్షా సమావేశం నిర్వహించి తగు సలహాలు, సూచనలను మెప్మా పీడీ పి శ్రీహరి తెలిపారు.

# పుస్తకాల ఫీజుల దోపిడిని అరికట్టాలి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 18)

జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు విద్యార్థులు దగ్గర్నుంచి అధిక మొత్తంలో వసూలు చేస్తున్న పాఠ్యపుస్తకాల ఫీజులను అరికట్టాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యూ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎల్.రాజశేఖర్ కోరారు. బుధవారం నాడు ఒంగోలులోని జిల్లా విద్యాశాఖ అధికారి వారి కార్యాలయంలో డీఈవోని కలిసి వినతిపత్రం సమర్పించారు. రాజశేఖర్ మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమై విద్యార్థుల తల్లిదండ్రులకు అనేక రకాల ఫీజులు భారమైన నేపథ్యంలో, జిల్లాలో ఉన్న ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాల యాజమాన్యాలు విద్యార్థుల దగ్గర్నుంచి పుస్తకాలు, యూనిఫారం, షూల పేరుతో 20వేల నుంచి 30వేల వరకు అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు.. దీనిని నియంత్రించాలని కోరారు. అలాగే గుర్తింపు లేకుండా అనేక పాఠశాలలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయని వాటిని అడ్డుకోవాలని అన్నారు. ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని ప్రభుత్వం ఆదేశాలున్న వాటిని ప్రైవేట్ యాజమాన్యాలు పాటించట్లేదని అటువంటి వాటి గుర్తింపు రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యు జిల్లా నాయకులు వి కోటి, వెంకట్రావు, సచిన్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.



షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం



## కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్, పరిశ్రమల శాఖ మంత్రి చిరాగ్ పాశ్వాన్‌తో మంత్రి నారా లోకేష్ భేటీ

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 18)

ఢిల్లీలో కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల శాఖ మంత్రి చిరాగ్ పాశ్వాన్‌తో మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. ఆయనతో పాటు ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి పలువురు ఎంపీలు పాల్గొన్నారు. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు సహకారం అందించాలని కోరారు. తన యువగళం పాదయాత్ర (తరువాయి 4లో...)

# జగన్ స్వార్థ రాజకీయానికి నిండు ప్రాణం బలి



### జగన్ కాన్వాయ్ ఢీ కొట్టి ఆగకుండా వెళ్లడం దుర్మార్గం
### పార్టీ మనుగడ కోసమే... మరణించిన ఏడాదికి పరామర్శలు
### జగన్ వ్యాఖ్యలు వల్లే నాగమల్లేశ్వరరావు ఆత్మహత్య
### సింగయ్య మృతికి జగన్ రెడ్డి బాధ్యత వహించాల్సిందే
### రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్

(షణ్ముఖ వెలుగు, అద్దంకి, జూన్ 18)

వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి స్వార్థ రాజకీయానికి నిండు ప్రాణం బలయ్యిందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ పల్నాడు పర్యటనలో భాగంగా గుంటూరు జిల్లా ఏటుకూరు సమీపంలోని లాల్ పురం జాతీయ రహదారిపై జగన్ కాన్వాయ్‌లోని వాహనం ఢీకొని సింగయ్య అనే వృద్ధుడు మరణించారు. దీనిపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి గొట్టిపాటి రవి బుధవారం ప్రకటన విడుదల చేశారు.

మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలపిన మంత్రి గొట్టిపాటి రవి కుమార్ వైసీపీ నేతల నిర్లక్ష్యం, అహంకారం కారణంగానే సింగయ్య దుర్మరణం పాలయ్యారన్నారు. కాన్వాయ్ ఢీ కొట్టిన ప్రమాదంలో సింగయ్యకు తీవ్ర గాయాలైనా సరే వైసీపీ నేతలెవరూ ఆస్పత్రికి కూడా తీసుకెళ్లకుండా రోడ్డు పక్కనే వదిలేశారని ఆక్షేపించారు. కనీస మానవత్వం మరచిన వైసీపీ నేతలు గాయాలపాలైన వ్యక్తి వృద్ధుడనే కనికరం కూడా లేకుండా వైసీపీ శ్రేణులు ప్రవర్తించిన తీరు వారి అహంకారానికి నిదర్శనమని స్పష్టం చేశారు. వైసీపీ అధినేత జగన్ తో పాటు ఆ పార్టీ నేతలు కూడా మానవత్వం లేకుండా దుర్మార్గంగా ప్రవర్తించారని తెలిపారు. స్థానికులు స్పందించి క్షతగాత్రుడ్ని గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లి చికిత్స అందించినా ఫలితం లేకుండా పోయిందని స్పష్టం చేశారు. వైసీపీ నేతలు సకాలంలో స్పందించి ఉంటే... సింగయ్య ప్రాణాలతో ఉండేవాడని ఆయన పేర్కొన్నారు. సింగయ్య మృతికి జగన్మోహన్ రెడ్డే పూర్తి బాధ్యత వహించాలని గొట్టిపాటి డిమాండ్ చేశారు.

**ఓటు బ్యాంకు రాజకీయాలు... సానుభూతి కోసమే..** సత్తెనపల్లికి చెందిన నాగమల్లేశ్వరరావు ఆత్మహత్య చేసుకోవడానికి, అతని కుటుంబ సభ్యులు అనాథలుగా మారడానికి నాడు జగన్మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలే ముఖ్య కారణమని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ విమర్శించారు. ఎన్నికల ఫలితాలకు (తరువాయి 4లో...)

# బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలు గురువారం నుంచి జిల్లాలో పునఃప్రారంభించాలి

### జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, జూన్ 18)106, 107

బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలులు గురువారం నుంచి జిల్లాలో పునఃప్రారంభించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఆదేశించారు. బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలుపై వ్యవసాయశాఖ, మార్క్ ఫెడ్ అధికారులతో కలెక్టరేట్ ఆవరణలోని ఈటిసి సమావేశ మందిరంలో బుధవారం సమావేశం జరిగింది. పొగాకు ధరలు తగ్గి భయంతో ఆందోళన చెందుతున్న రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని కలెక్టర్ చెప్పారు. వారి ఇబ్బందులను తొలగించేలా ప్రతి ఆకు కొనుగోలు చేస్తామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం అధికారులు పనిచేయాలన్నారు. బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలు చేయడానికి సీఎం యాప్ ను ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. ఇప్పుడు వరకు ఈ క్రాప్, ఏపీ ఏఎంఎస్‌లో నమోదైన రైతుల వివరాలను సీఎం యాప్ కు అనుసంధానించాలన్నారు. ప్రతి పొగాకు రైతు వివరాలను యాప్‌లో నమోదు చేయాలన్నారు. మార్క్ ఫెడ్ ద్వారా 25 మిలియన్ కేజీలను పొగాకును ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. రైతుల కొరకు పర్చూరులో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, టోల్ ఫ్రీ నెంబర్ అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఇలాంటి పరిస్థితి పునరావృతం గాకుండా ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను మళ్ళించాలన్నారు. అవగాహనతో వేరొక పంటలు వేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సీఎం యాప్ లో నమోదు చేసిన రైతుల నుంచి మాత్రమే పొగాకును కొనుగోలు చేస్తామని కలెక్టర్ తెలిపారు. రైతుల పేర్లు, పంట, భూమి, ప్రాంతం, సర్వేనెంబర్ లను అనుసంధానించాలన్నారు. ప్రస్తుతం పర్చూరులో రెండు కొనుగోలు కేంద్రాలు, చీరాలలో ఒక కొనుగోలు కేంద్రం ద్వారా మార్క్ ఫెడ్ కొనుగోలులు చేపడుతుందన్నారు. హెచ్‌డీ ఆర్, హెచ్ డి ఎం రకాలను ఒకే క్యాటగిరీ కిందకు తీసుకుని క్వింటా ధర రూ.12 వేలుగా ధర నిర్ణయించినట్లు చెప్పారు. హెచ్ డి ఎక్స్ రకం పొగాకు క్వింటా ధర రూ.6,000లుగా ప్రభుత్వం నిర్దేశించిందన్నారు. పొగాకు రైతుల పంటల వివరాలు నిక్కచ్చిగా ఉండాలని కలెక్టర్ చెప్పారు. జిల్లా వ్యాప్తంగా 67,132 ఎకరాలలో బ్లాక్ బర్లీ పొగాకు పంట సాగు చేయగా, ఈక్రాప్ లో కేవలం 50,513 ఎకరాలనే నమోదు చేయడమేమిటిని వ్యవసాయ శాఖ అధికారులను నిలదీశారు. కేవలం 28,019 రైతుల వివరాలను మాత్రమే ఈ క్రాప్ లో నమోదు చేయడంపై అసహనం వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో వ్యవసాయశాఖ సిబ్బంది సరిగా పనిచేయడం లేదని మందలించారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ లో (తరువాయి 4లో...)

# బ్లాక్ బర్లీ పొగాకు విక్రయాలను వేగవంతం చేయాలి

### కలెక్టర్‌లను ఆదేశించిన ముఖ్యమంత్రి చంద్రబాబు



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, జూన్ 18)

బ్లాక్ బర్లీ పొగాకు విక్రయాలను వేగవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. బుధవారం రాష్ట్ర సచివాలయం నుండి వీక్షణ సమావేశం నిర్వహించారు. వీక్షణ సమావేశమునకు జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి హాజరయ్యారు. జిల్లాలో బ్లాక్ బర్లీ పొగాకు పండించిన ప్రతి రైతు దగ్గర నుండి చివరి ఆకు వరకు కొనుగోలుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి కలెక్టర్ కు ఆదేశించారు. పొగాకు రైతుకు ప్రభుత్వం అండగా ఉంటుందని, వారిని అధైర్యపడవద్దని ఆయన తెలిపారు. రైతుల దగ్గర నుండి పొగాకును మార్క్ ఫెడ్ ద్వారా మరియు ప్రైవేటు కంపెనీల ద్వారా కొనుగోలు చేయుటకు చర్యలు తీసుకోవాలన్నారు. బాపట్ల జిల్లాలో 15 మిలియన్ల టన్నుల బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలుకు చర్యలు తీసుకోవాలన్నారు. పొగాకు కొనుగోలుపై సీఎం యాప్‌లో రైతుల పేర్లను వ్యవసాయ శాఖ సిబ్బందిచే నమోదు చేయించాలన్నారు. యాప్‌లో నమోదు అయిన రైతు ఎప్పుడు పొగాకు కొనుగోలు కేంద్రానికి వెళ్లాలి, ఎంత మొత్తం పొగాకును కేంద్రానికి తీసుకురావాలి, తదితర విషయాలపై తక్షణమే ఆ రైతుకు సమాచారం వస్తుందని అన్నారు. ఈ క్రాప్ లో నమోదైన రైతుల వివరాల ప్రకారం వారికి సమాచారం తెలియజేసి సీఎం వ్యాప్ లో రైతు వివరాల నమోదుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. యాప్ లో పేరు నమోదు చేసుకున్న మొదటి రైతు దగ్గర నుండి కొనుగోలు చేయటం జరుగుతుందన్నారు. రైతులు పండించిన బ్లాక్ బర్లి పొగాకు నాణ్యతను బట్టి హెచ్.డి.ఆర్, హెచ్.డి.ఎం పొగాకు రకానికి కేజీ వక్కింటికి 120 రూపాయలు, హెచ్.డి.ఎక్స్ రకానికి కేజీ వక్కింటికి రూ.60లు చొప్పున ధర (తరువాయి 4లో...)

# మద్దిపూడిలో యువకుడి దారుణ హత్య

(షణ్ముఖ వెలుగు, మద్దిపూడి, జూన్ 18)

మద్దిపూడి కొండవద్ద బుధవారం ఓ యువకుడి దారుణ హత్య చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మద్దిపూడి మండల విద్యా శాఖ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పని చేస్తున్న కొల్ల రాజశేఖర్ పొదిలి కొండ వద్ద దారుణ హత్యకు గురయ్యారు. రాజశేఖర్ గత 14 సంవత్సరాలుగా మద్దిపూడి ఎంఈఓ కార్యాలయంలో పని చేస్తున్నట్లు ఎంఈఓ ఈవి రంగయ్య తెలిపారు. మృతుడికి భార్య కళ్యాణి, 10 సంవత్సరాల వయస్సు కల్గిన పాప ఉంది. మృతుడి స్వగ్రామం కంభం మండలం తురిమెల్ల గ్రామం. గుర్తుతెలియని వ్యక్తులు రాజశేఖర్ మర్మావయవాలు కోసి హత్య చేసినట్లు ప్రాథమిక విచారణలో పోలీసులు గుర్తించారు. విషయం తెలుసుకున్న కనిగిరి డిఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్ డాగ్ స్క్వాడ్‌ను రంగంలోకి దింపారు. డిఎస్పీతో పాటు పొన్నలూరు ఎస్ఐ కె అనూక్, పోలీసు సిబ్బంది, క్లూస్ టీం సిబ్బంది ఉన్నారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ తొలుత రోడ్డు ప్రమాదంగా భావించామని, సంఘటనా స్థలాన్ని పరిశీలించిన అనంతరం హత్యగా భావిస్తున్నామన్నారు. అన్ని ఆధారాలను సేకరించామన్నారు.








## బైక్ ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

### మార్కాపురం సర్వజన వైద్యశాలలో చికిత్స



(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, జూన్ 18)

పెద్దారవీడు మండలం బద్వీడు చెర్లోపల్లి వద్ద నిన్న రాత్రి ద్విచక్ర వాహనం అదుపుతప్పి బోల్తా పడిన ఘటనలో తీవ్రంగా గాయపడిన వ్యక్తిని మార్కాపురం 108 సిబ్బంది మార్కాపురం సర్వజన వైద్యశాలలో చికిత్స నిమిత్తం చేర్చారు. గుర్తుతెలియని వ్యక్తి గా వైద్యులు గుర్తించి పోలీసులకు సమాచారం అందజేశారు. ప్రస్తుతం గాయపడిన వ్యక్తి కోమాలో ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఇతని ద్విచక్ర వాహనం ప్లేట్ నెంబర్ ఆధారంగా ఆన్‌లైన్‌లో మార్కాపురం పట్టణమని చూపిస్తున్నట్లు వైద్యశాల సిబ్బంది తెలిపారు.

## బంగారు బాల్యం యాప్ పై అవగాహన





(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జూన్ 18)

బంగారు బాల్యం కార్యక్రమంలో భాగంగా బుధవారం కనిగిరి డివిజన్ ఆర్డీవో కేశవ వర్ధన్‌రెడ్డి, డిఎల్‌డిఓ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో కనిగిరి డివిజన్ స్థాయిలో అధికారులకు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు వల్నరబుల్ చిల్డ్రన్ గుర్తుంచుటకు రూపొందించిన యాప్ పై పవిత్ర ఫంక్షన్ హాల్లో ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారీయా బంగారు బాల్యం యాప్ గురించి జూం ద్వారా మాట్లాడారు. వల్నరబుల్ చిల్డ్రన్స్‌ను ఈ సర్వే ద్వారా గుర్తిస్తే వారికి ప్రభుత్వం ద్వారాగాని ప్రవేట్ ద్వారా పి 4 కార్యక్రమంలో వారికి అవసరమైన సహాయం చేయించి బాలల బంగారు భవిష్యత్ కు బాటలు వేయవచ్చునని అన్నారు. బాలలకు సహాయం చేయుటకు ఒక మంచి అవకాశం అని తెలిపారు. ఈ సర్వే సచివాలయం పరిధిలో ఎంఎస్‌కె లు చేయాలని అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. అనంతరం ప్రకాశం జిల్లా బంగారు బాల్యం నోడల్ అధికారి వి గిరిధర్ శర్మ, జిల్లా నోడల్ ఎన్‌జీవో సార్డ్స్ సంస్థ పిడి సునీల్ కుమార్, యాప్ డెవలప్మెంట్ చేసిన ఐటీ వింగ్ అధికారి నాగార్జున యాప్ పై అధికారులకు అవగాహన కలిగించారు. కార్యక్రమంలో కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, ఐసిడిఎస్ పి డి ఎస్ సువర్ణ, కనిగిరి ఎంఆర్ఓ ఎవి రవిశంకర్, ఎంపిడిఓ ప్రభాకర్ శర్మ, కనిగిరి డివిజన్ ఎంపిడిఓలు, ఎంఈఓలు, ఐసిడిఎస్ సిడిపిఓలు, సూపర్ వైజర్స్, మహిళా పోలీస్‌లు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేయాలి



(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, జూన్ 18)

వైసీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ జనరల్ సెక్రెటరీగా నియమితులైన మండలంలోని దేవరాజుగట్టుకు చెందిన బుజ్జి బుధవారం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖరను ఎర్రగొండపాలెం వైసీపీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతంపై ఫోకస్ చేయాలని ఎమ్మెల్యే తాటిపర్తి బుజ్జికి సూచించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ కృష్ణారెడ్డి ఇతర మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బ్లాక్ బర్లీ పొగాకు విక్రయాలను వేగవంతం చేయాలి

నిర్ణయించడమైనదని అన్నారు. పొగాకు కొనుగోలు చేసి ఏరోజుకారోజు వివరాలను తెలియజేయాలని ప్రకాశం, బాపట్ల, గుంటూరు, పల్నాడు జిల్లా కలెక్టర్లను ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి జిల్లాలో బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలుకు సంబంధించి బాపట్ల, పర్చూరు ఎమ్మెల్యే, వ్యవసాయ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నామని, పర్చూరులో రెండు, చీరాలలో ఒక పొగాకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడమైనదని, ప్రభుత్వం నిర్దేశించిన విధంగా మొదటి దశలో 14వేల 8 వందల టన్నుల బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలుకు చర్యలు తీసుకోవడం అయినదని, పొగాకును ఈనెల 19వ తేదీ నుండి కొనుగోలుకు చర్యలు తీసుకోవడమైనదని జిల్లా కలెక్టర్ ముఖ్యమంత్రి వివరించారు. ఈ కార్యక్రమంలో మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ కరుణశ్రీ, తదితరులు పాల్గొన్నారు.




## కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్, పరిశ్రమల శాఖ మంత్రి చిరాగ్ పాశ్వాన్‌తో మంత్రి నారా లోకేష్ భేటీ



విశేషాల పుస్తకాన్ని కేంద్రమంత్రికి అందజేశారు. బుధవారం ఢిల్లీలో భారత ఉప రాష్ట్రపతి జగదీప్ ధంఖర్‌ని మర్యాదపూర్వకంగా ఆయన కార్యాలయంలో ఆంధ్రరాష్ట్ర మంత్రి నారా లోకేష్, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఇతర పార్లమెంట్ సభ్యులు కలిసారు.



## రైతులకు ఈకేవైసీ తప్పనిసరి

(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, జూన్ 18)

అన్నదాత సుఖీభవ పథకానికి అర్హులైన రైతులు తప్పనిసరిగా ఈ కేవైసీ చేయించుకోవాలని ఏవో లక్ష్మీనారాయణ అన్నారు మండలంలోని బద్వీడు చెర్లోపల్లి గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కేవైసీ చేయించుకునేందుకు ఈనెల 20న ఆఖరు తేదిగా ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఆయన వెంట సిబ్బంది రవి తదితరులు పాల్గొన్నారు.



## కాలువల్లో పేరుకు పోయిన చెత్తను తొలగించండి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 18)

ఒంగోలులోని భాగ్యనగర్ 4వ లైన్ లోనీ 2,3,4 రోడ్డు క్రాస్‌లో కాలువలో పడిన చెత్త వల్ల కాలువలు బ్లాక్ అవడం జరుగుతుంది. చెత్త ఎక్కడికక్కడ పేరుకుపోవడంతో దుర్వాసన వస్తున్నాయని స్థానికులు తెలుపుతున్నారు. మున్సిపల్ సిబ్బంది వస్తున్నారే కానీ కాలువల్లో పేరుకు పోయిన చెత్తను తీయడం లేదని స్థానికులు తెలుపుతున్నారు.







## బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలు గురువారం నుంచి జిల్లాలో పునఃప్రారంభించాలి

తప్పులు తడికలుగా రైతుల వివరాలు నమోదు చేస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. వారంలోగా పొగాకు రైతుల వివరాలను ఆన్ లైన్ లో నిక్షిప్తం చేయాలన్నారు. బ్లాక్ బర్లీ సాగుతో తీవ్రంగా నష్ట పోతున్న రైతులను ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చిందని పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు తెలిపారు. రైతు ప్రభుత్వం కావడంతో పొగాకును రాష్ట్ర ప్రభుత్వం తొలిసారిగా కొనుగోలు చేస్తుందన్నారు. పొగాకు కొనుగోలుకు రూ.300 కోట్ల నిధులను ప్రభుత్వం కేటాయించిందన్నారు. 25 మిలియన్ కేజీలను కొనుగోలు చేయాలని లక్ష్యాలను నిర్దేశించిందన్నారు. ప్రభుత్వం ఆలోచనలు కనుగుణంగా పనిచేయాలన్నారు. రైతు ప్రయోజనాల కోసం ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందన్నారు. మార్క్ ఫెడ్ ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేస్తున్న పొగాకును వేర్ హౌసింగ్ కార్పొరేషన్ గోదామలలో భద్రపరుస్తున్నట్లు చెప్పారు. రైతులకు మేలు చేయాలనే ఉద్దేశంతో పొగాకును ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. రైతులకు ఎలాంటి సమస్యలు రాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. రైతులకు మేలు చేయాలని ఉద్దేశంతో సహకరించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామకృష్ణ, మార్క్ ఫెడ్ అధికారి కరుణశ్రీ, మార్కెటింగ్ శాఖ అధికారి రమేష్ బాబు, వ్యవసాయ, మార్కె ఫెడ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## జగన్ స్వార్థ రాజకీయానికి నిండు ప్రాణం బలి

ముందు తాడేపల్లి ప్యాలెస్ లో కూర్చుని వై నాట్ 175 అంటూ జగన్ మోహన్ రెడ్డి నమ్మ బలకడం కారణంగానే వేలాది మంది అమాయక కార్యకర్తలు, బెట్టింగ్ లు కాసి నిండా మునిగిపోయారని మంత్రి గొట్టిపాటి ఆరోపించారు. అటువంటి వారిలో అప్పుల బాధ, ఒత్తిళ్లు తట్టుకోలేని నాగమల్లేశ్వరరావు లాంటి వారు ఎందరో ఆత్మహత్యలకు పాల్పడి... అర్థాంతరంగా బలవన్మరణాలకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. చనిపోయిన ఏడాది తరువాత పరామర్శల పేరుతో రాజకీయ లబ్ధి పొందాలని వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి చూస్తున్నారని మంత్రి గొట్టిపాటి దుయ్యబట్టారు. సానుభూతి కోసం ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నారని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. అధికారంలో ఉన్నప్పుడు తాడేపల్లి ప్యాలెస్ దాటని జగన్మోహన్ రెడ్డికి... ఇప్పుడు ప్రజలు, కార్యకర్తలు, పరామర్శలు గుర్తొచ్చాయని ఎద్దేవా చేశారు. కార్యకర్తలకు ఏనాడూ కనీస సహాయం చేయని జగన్మోహన్ రెడ్డి అనుకోలేదని మంత్రి పేర్కొన్నారు, కేవలం రాజకీయ అవసరాల కోసం కార్యకర్తలను పావులుగా వాడుకుంటున్నారని తెలిపారు. గతంలోనూ ఇదే విధంగా పరామర్శలు, ఒక్క ఛాన్స్ ఇవ్వండి అంటూ ప్రజలను నమ్మించి , అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రాన్ని, ప్రజల్ని నిండా ముంచేశారని గుర్తు చేశారు. జగన్ మోసపు మాటలకు మరోసారి మోసపోవడానికి ఆంధ్రప్రదేశ్ ప్రజలు సిద్ధంగా లేరని గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు. ఖాళీ అవుతున్న వైసీపీని కాపాడుకోవడానికి డ్రామాలాడుతున్నారని పేర్కొన్నారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేస్తున్నవన్నీ మోసపూరిత పరామర్శలు, మోసపూరిత వాగ్ధానాలేనని... జగన్ పార్టీనే ఒక మోసపూరిత పార్టీ అని మంత్రి గొట్టిపాటి విమర్శించారు.

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకులాల్లో 6,7,8,9 వ తరగతుల్లో మిగిలిన సీట్లకు దరఖాస్తులు ఆహ్వానం

(షణ్ముఖ వెలుగు, అమరావతి, జూన్ 18)

రాష్ట్రంలోని డా.బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో 6,7,8,9 వ తరగతుల్లో మిగిలిన సీట్ల అడ్మిషన్ల కోసం ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్‌టిట్యూషన్స్ సొసైటీ ప్రధాన కార్యాలయ అధికారలు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. 19 నుంచి ఆయా పాఠశాలల్లో ఈ ధరఖాస్తులు స్వీకరిస్తారు. ధరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో ఈ నెల 25వ తేదీ (25 జూన్ 2025) పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎస్సి, ఎస్టీ, బీసీ వెనుకబడిన వర్గాల విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీల వివరాలు

6 వ తరగతి - 3,095
7 వ తరగతి - 1255
8 వ తరగతి - 882
9 వ తరగతి - 875

## యోగా సాధన, సర్టిఫికెట్ల ప్రధానం పై దృష్టి సారించాలి

### రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 18)

అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొనే వారికి అవసరమైన సాధన, సర్టిఫికెట్ల ప్రధానంపై మరింతగా దృష్టి సారించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ చెప్పారు. బుధవారం సాయంత్రం రాష్ట్ర సచివాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రకాశం భవనం నుంచి జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ హాజరయ్యారు. యోగాసనాలలో పాల్గొనేందుకు రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిని వేదికల వారీగా ట్యాగ్ చేసి, సకాలంలో వచ్చి పాల్గొనేలా పర్యవేక్షించాలని విజయానంద్ చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ డిఎంహెచ్వో వెంకటేశ్వర్లు, డీఈవో కిరణ్ కుమార్, బీసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు, జిల్లా ఆయుష్ విభాగ సీనియర్ వైద్యులు భీమ్ నాథ్, డిఆర్డిఏ పి.డి. నారాయణ, మెప్మా పీడీ శ్రీహరి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సాంకేతిక పరిజ్ఞానంతో వ్యవసాయంలో లాభం

## జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా









(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 18)

సాంకేతిక పరిజ్ఞానాన్ని, యంత్ర పరికరాలను వినియోగించడం ద్వారా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవచ్చని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ దిశగా ప్రత్యేక దృష్టి సారించినట్లు ఆమె చెప్పారు. రైతులకు రాయితీపై వ్యవసాయ పరికరాల పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం ప్రకాశం భవనంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వర్ణాంధ్ర - 2047 విజన్ డాక్యుమెంట్ ప్రణాళికలో వ్యవసాయానికి అధిక ప్రాధాన్యం ఇచ్చినట్లు చెప్పారు. వ్యవసాయ, దాని అనుబంధ రంగాలను మన జిల్లా అభివృద్ధికి ప్రధాన చోదక శక్తిగా గుర్తించినట్లు కలెక్టర్ తెలిపారు. 15 శాతం వృద్ధి రేటు లక్ష్యముగా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. వ్యవసాయంలో వస్తున్న నూతన ధోరణులను రైతులు గమనిస్తూ సాంకేతిక పరిజ్ఞానాన్ని, యంత్ర పరికరాలను వినియోగించడం ద్వారా మెరుగైన దిగుబడి సాధించి సాగును లాభసాటిగా మార్చుకోవచ్చని కలెక్టర్ చెప్పారు. ఈ క్రమంలోనే రాష్ట్ర ప్రభుత్వం వ్యక్తిగతంగా రైతులకు ఉపయోగపడేలా రాయితీపై యంత్ర పరికరాలను అందిస్తున్నట్లు తెలిపారు. 2024 - 25 సంవత్సరంలో జిల్లాలో 1257 మంది రైతులకు రూ.6.05 కోట్ల విలువైన యంత్ర పరికరాలను అందించినట్లు చెప్పారు. ఇందులో రూ.2.75 కోట్లను రాయితీగా ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. రైతుల అవసరాలను తెలుసుకొని వారికి రాష్ట్ర ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలుస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. సాగుకు అవసరమైన ఎరువులు, రసాయనాల సరఫరాలో కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా అర్హులైన రైతులకు డ్రోన్లు, స్ప్రేయర్లు, సాదా మరియు ఎదగొర్రులను, కలుపుతీత పరికరాలను కలెక్టర్ పంపిణీ చేశారు. వీటిని వినియోగించడం ద్వారా తమకు కలిగే ప్రయోజనాలను రైతులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారులు, సాంకేతిక సిబ్బంది, పనిముట్ల పంపిణీ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# 50 శాతం రాయితీతో వ్యవసాయ పరికరాలు

## జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి





(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, జూన్ 18)

చిన్న, సన్న, కారు రైతుల వ్యక్తిగత వ్యవసాయ పరికరాల సరఫరాలో రాయితీ మొత్తాన్ని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి రైతులకు అందజేశారు. బుధవారం స్థానిక జిల్లా కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో చెక్కు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. చిన్న ,సన్న కారు రైతులకు వ్యవసాయ పరికరాలను 50 శాతం రాయితీతో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత ఐదేళ్లలో రాయితీ పై పనిముట్లు పొందని రైతులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం స్టేట్ ఫామ్ మేకనైజేషన్, అగ్రికల్చర్ మేకనైజేషన్ క్రింద వ్యవసాయ యంత్ర పరికరాలను మంజూరు చేసిందని ఆయన తెలిపారు. కర్షక పోర్టల్ ఆధారంగా లబ్ధిదారులను సాంకేతికంగా ప్రభుత్వ వివరాలను వినియోగించి పారదర్శకంగా ఎంపిక చేసి యంత్రాలను అందజేయడమైందన్నారు. 577 మందికి ట్రాక్టర్‌తో నడిచే యంత్ర పరికరాలు, 42 మందికి రోటమేటర్లు, 51 మందికి బ్యాటరీ స్ప్రేయర్లు, 374 మందికి పవర్ స్ప్రేయర్లు, 5 గురికి ట్రాక్టర్ స్ప్రేయర్లు, 3 పవర్ వీడర్లు, 4 గురికి బ్రష్ కట్టర్, 5 గురికి పవర్ టిల్లర్లను గత 4 మాసముల నుండి రైతు కేంద్రాల వద్ద అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. మొత్తం ఒక వెయ్యి 61 మంది రైతులకు వివిధ రకాల వ్యవసాయ యంత్ర పరికరాలను అందజేయడమైందన్నారు. ఈ యంత్రాలను ఆగ్రో ద్వారా సరఫరా చేయడమైనదని తెలిపారు. ఒక వెయ్యి 61 మంది రైతులకు వ్యవసాయ యంత్ర పరికరాలకు సంబంధించి 50 శాతం రాయితీ మొత్తం 2 కోట్ల10లక్షల2వేల358 రూపాయలను రైతులకు అందజేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. ఈ కార్యక్రమంలో కొంతమంది చిన్న సన్నకారు రైతులకు తైవాన్ స్ప్రేయర్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మరాజు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరు సాంబశివరావు, బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్‌బాబు, జిల్లా వ్యవసాయశాఖ సంయుక్త సంచాలకులు రామకృష్ణ, జిల్లా వ్యవసాయ సహాయ సంచాలకులు లక్ష్మి, బాపట్ల వ్యవసాయ అధికారి శారద, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# బాలికలకు సైకిల్ పంపిణీ చేసిన వరల్డ్ విజన్ సంస్థ

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జూన్ 18)




కందుకూరులో ఎంఈవో ఆఫీస్ నందు వరల్డ్ విజన్ ఇండియా ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఎవరైతే స్కూల్ కి వెళ్ళడానికి బస్ సౌకర్యం లేక నడిచి వెళ్లి చదువుకునే బాలికలకు వరల్డ్ విజన్ సంస్థ బుధవారం 17 సైకిల్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కందుకూరు మునిసిపల్ కమిషనర్ అనూష , డిప్యూటీ డిఇఓ నరసింహం, కందుకూరు ఎంఈవో సుబ్బారావు రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి మునిసిపల్ కమిషనర్ అనూష మాట్లాడుతూ , చదువుకునే పిల్లలకు వారి సౌకర్యార్ధం వరల్డ్ విజన్ సంస్థ వారు సైకిళ్ళు పంపిణీ చేయడం హర్షించదగ్గ విషయం అని కొనియాడారు. ఈ సంస్థ కల్పించే ప్రతి మంచి అవకాశాన్ని విద్యార్థులు అందరూ వినియోగించుకుని మీ కెరీర్ లో చదువును అభివృద్ధి చేసి భవిష్యత్ తీర్చి దిద్దుకోవాలని, విద్యార్థులకు సూచనలు ఇచ్చారు. డిప్యూటీ డీఈవో పీఏ నరసింహ మాట్లాడుతూ దూరప్రాంత నుండి స్కూల్ కి వచ్చే పిల్లలకు ఈ సైకిల్స్ ఎంతో ఉపయోగడతాయి. ఈ అవకాశం సద్వినియోగం చేసుకొని బాగా చదువుకొని గొప్ప స్థాయి లోకి రావాలని విద్యార్థులందరు ను ఉద్దేశిని మాట్లాడారు. ఎంఈవో సుబ్బారెడ్డి మాట్లాడుతూ వరల్డ్ విజన్ సంస్థ పేద విద్యార్థులకు గత కొన్ని సంవత్సరాల నుంచి స్కూల్ బ్యాగ్స్, నోట్ బుక్స్,గైడ్స్ బరువు తక్కువ పిల్లలకు ,ప్రెగ్నెంట్ ఉమెన్స్‌కు నిత్యావసర వస్తువులు పంపిణీ పేద విద్యార్థులకు కాలేజీ ఫీజులు చెల్లిస్తూ ఎంతో మంది పిల్లలకు ,ఎడ్యుకేషన్ హెల్ప్ చేస్తున్నారు. వరల్డ్ విజన్ సంస్థ వారు ఈ విధమైన సేవా భావం కలిగి ఈ కందుకూరు మండలంలో పరిసర ప్రాంతాల్లో విజన్ కలిగిబ్ పని చేస్తున్నారు అందుకు వరల్డ్ విజన్ సంస్థ వారిని అభినందిస్తున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరల్డ్ విజన్ మేనేజర్ కె యేషయ, ప్రోగ్రాం కో ఆర్డినేటర్ వై.పుల్లయ్య, వాలంటీర్స్, విద్యార్థుల తల్లిదండ్రులు, కమ్యూనిటీ పెద్దలు పాల్గొన్నారు.

# గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం




(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జూన్ 18)

మండలంలోని ఉలవపాడు 3, కరేడు 1 రైతు సేవ కేంద్రం పరిధిలోని గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి విజయ్ కుమార్ మాట్లాడుతూ ఇప్పుడు అన్ని రైతు సేవ కేంద్రాలలో మట్టి పరీక్ష కోసం మట్టి నమూనా సేకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ మట్టి పరీక్షల ద్వారా రైతులు తమ పొలాలలో గల పోషక శాతాలను తెలుసుకోవచ్చని తద్వారా వారు పొలాలలో వేయవలసిన ఎరువులు మోతాదులను నిర్ణయించుకోవచ్చని తెలియజేశారు, అలాగే ప్రస్తుతం రైతులకు 50 శాతం రాయితీ పై జీలుగలు, జనములు పంపిణీ చేయటం జరుగుతున్నది అని తెలియజేశారు. జీలుగా ఒక కిలో ధర.రూ.51.50లు కాగా జనుములు ఒక కిలో ధర రూ.54.50లుగా, రైతు వాటాగా చెల్లించాలని తెలిపారు. వీటి సాగువలన భూమిలోని సేంద్రియ కర్బనశాతం పెరుగుతుందని తెలిపారు. ఒక ఎకరాకు జనుములు 10 కేజీలు, ఒక ఎకరాకు జీలుగులు 10 కేజీలు, ఒక ఎకరాకు పిల్లి పెసర 8 కేజీలు ఇవ్వడం జరుగుతుందన్నారు. విత్తనాలకు రైతులు తమ ఆధార్ కార్డు, పొలం పట్టాదారు పాస్ పుస్తకం, ఫోన్ నెంబరు తీసుకుని మీ గ్రామాల్లో గల రైతు సేవ కేంద్రాలకు వెళ్లి పర్మిట్లు రాయించుకోవాలని తెలిపారు. అలాగే భూసార పరీక్షలను చేయించుకోవడానికి రైతుల స్వచ్ఛందంగా ముందుకు రావాలని తెలియజేశారు. కార్యక్రమంలో కరేడు వ్యవసాయ సహాయకులు మానస ప్రియదర్శిని, వంశీకృష్ణ, ఉలవపాడు వ్యవసాయ సహాయకులు అజయ్ నాయుడు, కందుకూరు వ్యవసాయ మార్కెట్ నుంచి గోడౌన్ అసిస్టెంట్ మహమ్మద్ భాష, గ్రామ రైతులు పాల్గొన్నారు.




# విద్యార్థినికి సూర్యా శ్రీ ట్రస్ట్ ఆర్థిక సాయం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 18)

ఇస్లాం పేటకు చెందిన షేక్ ఎద్దాని క్యాన్సర్ అనే అనారోగ్యంతో ఇటీవల చనిపోయారు. తన కూతురు ఆఫ్రిన్‌కి పదో తరగతిలో 600కి 562 మార్కులు సాధించింది. కుటుంబ పోషణ భారంగా చదువు ఆపేసే పరిస్థితి నెలకొంది. ఈ విషయం తెలుసుకున్న సూర్యా శ్రీ ట్రస్ట్ చైర్మన్ సయ్యద్ షహనాజ్ ప్రవాస భారతీయురాలు సిరితో మాట్లాడి ఆఫ్రిన్‌కి కాలేజీ ఫీజు, పుస్తకాలు నిమిత్తం నేడు ట్రస్టు కార్యాలయంలో సయ్యద్ షహనాజ్ ట్రస్ట్ సెక్రటరీ సర్దార్ చేతుల మీదగా రూ.34,000 చెక్ అందజేశారు. భవిష్యత్తులో కూడా ఆఫ్రిన్‌కి చదువు నిమిత్తం సహాయ, సహకారాలు, అందజేస్తామని తెలిపారు.

# కుంచేపల్లి, దాసళ్లపల్లిలో పొలం పిలుస్తోంది





(షణ్ముఖ వెలుగు, పొదిలి, జూన్ 18)

మండలంలోని కుంచేపల్లి, దాసళ్లపల్లి గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు మాట్లాడుతూ కౌలుకు సాగు చేసుకునే ప్రతి రైతు కూడా తప్పనిసరిగా పంట సాగు హక్కు పత్రం కార్డ్స్ తీసుకోవాలని తెలిపారు. ఈ పంట సాగు హక్కు పత్రాలను గ్రామ రెవెన్యూ అధికారిని సంప్రదించి పొందాలని అలానే ఈ కార్డులు 11 నెలలు మాత్రమే కాల పరిమితి కలిగి ఉంటాయన్నారు. యజమాని రైతులకి ఎలాంటి నష్టం జరగదని తెలిపారు.

### కౌలు కార్డు ఉపయోగాలు

ఈ పంట నమోదు, అతివృష్టి, అనావృష్టి సమయంలలో పంట నష్టపరిహారం ఇన్సూరెన్, అదేవిధంగా పం పండించిన పంటలను మద్దతు ధరకి అమ్ముకోవడానికి, సబ్సిడీ ద్వారా విత్తనాలు పొందడానికి ఈ పంట సాగు హక్కు పత్రాలుపత్రం ఉపయోగపడుతుందని వివరించారు. కంది విత్తనాలని విత్తేముందే తప్పనిసరిగా విత్తనశుద్ధి చేయాలి అన్నారు. కిలో విత్తనానికి 8 గ్రాముల ట్రై కోడెర్మా విరిడే లేదా 3 గ్రాములు కార్బండిజం లేదా ఇమిడాక్లోఫ్రిడ్ 5 ఎంఎల్ కేజీ విత్తనానికి కలిపి విత్తనశుద్ధి చేయాలి అని తెలిపారు. ఇలా చేయడం వలన విత్తనం ద్వారా వచ్చే పురుగు మరియు తెగుళ్ళ వ్యాప్తి తగ్గించుకోవచ్చు అని తెలిపారు. జిల్లా వనరుల కేంద్రం, ఒంగోలు ఏవో శైలజ రాణి మాట్లాడుతూ కిచెన్ గార్డెన్ క్రింద అందరూ రైతులు కూరగాయలు సాగు చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు జి.గురుబ్రహ్మం, ఆయా గ్రామ రైతు పాల్గొన్నారు.

# విద్యార్థుల సంఖ్యను పెంపొందించాలి



(షణ్ముఖ వెలుగు, కంభం, జూన్ 18)

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంపొందించాలని, ఎన్రోల్మెంట్ ఉపాధ్యాయుల స్థాయిని నిర్దేశిస్తుందని ఎంపీడీవో వీరభద్రాచారి అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంఈవో మాల్యాద్రి అధ్యక్షతన ప్రధానోపాధ్యాయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో,ఎంఈవోలు,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాలల సమగ్ర అభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. డొక్కా.సీతమ్మ మధ్యాహ్న బడి భోజనంలో సన్న బియ్యం ప్రభుత్వ పాఠశాలల ప్రతిష్ఠను మరింతగా పెంచాయని,తల్లికి వందనం,విద్యార్థి మిత్ర తదితర పథకాలను వివరిస్తూ పాఠశాల నిర్వహణపై సూచనలు చేశారు.కార్యక్రమంలో సిఆర్పిలు, మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# 24న ఒంగోలు రానున్న వైఎస్ షర్మిలమ్మ

# ప్రజా సమస్యలపై జిల్లా సమావేశంలో విస్తృత స్థాయి చర్చ

## వెలుగొండ ప్రాజెక్టు సత్వర నిర్మాణం మార్కాపురం జిల్లా ఏర్పాటు పై తీర్మానాలు

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జూన్ 18)

వెలిగొండ ప్రాజెక్టు సత్వర నిర్మాణం, మార్కాపూర్ కేంద్రంగా మార్కాపురం జిల్లా ఏర్పాటు చేయాలని కోరుతూ ఈ నెల 24 తేదీన ఒంగోలులో జరగనున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో తీర్మానం చేయనున్నట్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ సైదా నేడు మార్కాపురంలో జరిగిన విలేకరుల సమావేశంలో తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలరెడ్డి జిల్లాల పర్యటనలో భాగంగా ప్రకాశం జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో ఈ నెల 24వ తేదీ ఒంగోలు వస్తున్నారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జిల్లాలోని పలు సమస్యల మీద చర్చ జరుగుతుందని తెలిపారు ముఖ్యంగా మార్కాపురం నియోజవర్గం. ప్రజల చిరకాల వాంఛ అయిన వెలుగొండ ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాలని, అలాగే మార్కాపురం జిల్లాగా చేయాలని, అలాగే అసంపూర్తిగా మిగిలిన ఉన్నటువంటి మార్కాపురం మెడికల్ కాలేజీ పనులు మొదలు పెట్టాలని, అలాగే మార్కాపురం ఒకప్పుడు మార్కాపురం పలకలకు ప్రసిద్ధిగాంచిన పరిశ్రమలుగా పిలుచుకునేవాళ్ళు, కానీ ఈనాడు ఆ పరిస్థితి లేదు అందుకని మార్కాపురంలో పరిశ్రమలు తేవాలని, ఒంగోలు పాలకేంద్రం లక్ష కుటుంబాలకు పైగా ఆశ్రమం ఇచ్చే ఈ పాల కేంద్రం తెరవాలని, అలాగే అబ్దుల్ కలాం పేరు మీద నిర్మించిన త్రిబుల్ ఐటీ కళాశాల శాశ్వత భవనాలు నిర్మించాలని , అలాగే పొగాకు రైతుల మద్దతు ధర కల్పించి ఆదుకోవాలని, అలాగే బొప్పాయి, మిర్చి రైతులకు ఆదుకోవాలని అలాగే మార్కాపూర్ ముస్లిం షాదీ ఖానా గత 18 సంవత్సరాలగా నుంచి దాన్ని పూర్తి చేయాలని కోరుతున్న ఇప్పటికి పట్టించుకునే పరిస్థితి లేదని ఆయన అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ ఉద్యమాలకు శ్రీకారం చుట్టుపడుతుందని ఆయన అన్నారు. ముఖ్యంగా పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసింది జిల్లా కార్యవర్గం మండల కమిటీలు ఇప్పటికే ఏర్పాటు చేయటం జరిగిందని త్వరలోనే అన్ని నియోజకవర్గాల్లో తిరిగి గ్రామ కమిటీలను బూత్ కమిటీలను అనుబంధ కమిటీలను ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కాపూర్ టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ సయ్యద్ ఇమ్రాన్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రెహనాబాను, జిల్లా మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్ షేక్ షంషీరాలి, ప్రధాన కార్యదర్శి, షేక్ మహబూలి, మార్కాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి రమేష్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని, తర్లపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ హుస్సేన్, కొనకనమిట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఇమ్మానియేల్ షేక్ అబ్దుల్లా, ఇతర కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.




## యోగా సాంగ్ కాంపిటేషన్ విజేత

### కొండపి తహశీల్దార్ శ్రీనివాసరావుకు బహుమతి ప్రధానం







(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, జూన్ 18)

బుధవారం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా తరపున యోగ సాంగ్ కాంపిటీషన్లో గెలుపొందిన కొండపి తహశీల్దార్ శీలం శ్రీనివాసరావు, యోగ స్కిట్ కాంపిటీషన్‌లో గెలుపొందిన పూర్ణచంద్రరావు బృందానికి రాష్ట్ర పర్యాటక, సంస్కృతిక, సినిమాటోగ్రఫి శాఖ మంత్రి కందుల దుర్గేష్, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ చేతుల మీదుగా అవార్డుల ప్రధానం చేశారు.

## చెవిరెడ్డి అరెస్టును ఖండించిన ప్రకాశం జిల్లా వైసీపీ అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 18)

ఒంగోలు పార్లమెంట్ ఇంచార్జ్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అక్రమ అరెస్టును ప్రకాశం జిల్లా వైఎస్ఆర్ సీపీ అధ్యక్షుడు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ఎక్స్ వేదికగా ఖండించారు. ఒంగోలు పార్లమెంట్ ఇంచార్జ్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, అక్రమ అరెస్టును ఖండిస్తున్నామన్నారు. చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి మొదటి నుంచి స్వచ్ఛంద సేవా సంస్థల ద్వారా ప్రజలకు అనేక సేవలు చేస్తూ తన నిబద్ధత, నిజాయితీ, పారదర్శకత వంటి లక్షణాలు పునికిపుచ్చుకున్న వ్యక్తి భాస్కర్‌రెడ్డి, అలాంటి వ్యక్తిని అక్రమంగా లిక్కర్ స్కాంలో అరెస్టు చేయటం చాలా దురష్టకరం ఆయన అరెస్టును ఖండిస్తున్నామని బూచేపల్లి అన్నారు.

## యోగాంధ్ర కార్యక్రమ ఏర్పాట్లలో ఎమ్మెల్యే ఇంటూరి







(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జూన్ 18)

విశాఖలో జూన్ 21న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహణ సందర్భంగా యోగాంధ్ర కార్యక్రమం ఏర్పాట్లపై బుధవారం శృంగవరపుకోట నియోజకవర్గం లోని లక్కవరపుకోట మండలంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత తో కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో శృంగారపు కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారుల పాల్గొన్నారు.

# నాటక రంగానికి వన్నె తెచ్చిన నాగినేని




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 18)

నాటక రంగంలో సంగీతం, సాహిత్యం, నాట్యం, నటన, రచన దర్శకత్వం వంటి అన్ని విభాగాలలో తిరుగులేని విధంగా అత్యంత ప్రభావశీలమైన స్ఫూర్తిదాయకమైన బాధ్యతలు నిర్వహించిన ప్రత్యేక హార్మోనిస్టు నాగినేని నరసింహారావు నాటక రంగానికి వన్నెతెచ్చిన ముద్దుబిడ్డగా జిల్లా నాటక రంగ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిపోయారని పలువురు నాటక ప్రముఖులు, కవులు సాహితీవేత్తలు పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం శ్రీ నాగినేని మెమోరియల్ ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక సీవిఎన్ రీడింగ్ రూమ్ అండ్ క్లబ్ ఆవరణలో స్వర్గీయ నాగినేని నరసింహారావు 17వ వర్ధంతి సభ జరిగింది. సంస్థ అధ్యక్షుడు మిడసల మల్లికార్జున రావు సంచాలకత్వంలో జరిగిన ఈ సభ కార్యక్రమానికి అసోసియేషన్ కార్యదర్శి కనమాల రాఘవులు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీకృష్ణదేవరాయ సాహిత్య సాంస్కృతిక సేవా సమితి అధ్యక్షులు కుర్రా ప్రసాద్ బాబు మాట్లాడుతూ తన ప్రతిభ పాటవాలతో నాటక రంగ బలోపేతానికి నాగినేని నరసింహారావు తన శాయశక్తులా కృషి చేశారన్నారు... విశ్రాంత జిల్లా అటవీ శాఖ అధికారి గుంటూరు సత్యనారాయణ ఆదినారాయణ మాట్లాడుతూ 50 ఏళ్ల పాటు పౌరాణిక నాటక రంగానికి సుదీర్ఘ సేవలను అందించి తనలాంటి ఎందరో కళాకారులను తీర్చిదిద్దిన నరసింహారావు సేవలు చిరస్మరణీయమన్నారు. విశ్రాంత ఆదాయపు పన్ను అధికారి మేడబలిని సాంబశివరావు మెడ బలిమి సాంబశివరావు మాట్లాడుతూ నవరసాలను అలవోకగా పోషించే నాగినేని వంటి వ్యక్తులు అరుదుగా జన్మిస్తారని, ఆయన పేరుతో అసోసియేషన్ ఏర్పాటు చేసి నాటక రంగ అభివృద్ధికి పాటుపడుతున్న సంస్థ కార్యవర్గాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో సాహిత్య సంస్థల ప్రతినిధులు డాక్టర్ సంత వేలూరి కోటేశ్వరరావు, ఓరుగంటి ప్రసాద్, మిట్నసల శాంతారావు, దేవరశెట్టి సింగయ్య, ఐనంపూడి నరసింహారావు, కొప్పోలు వెంకటేశ్వర్లు,తానికొండ చెన్నయ్య, దామవరపు ముసలయ్య, నలమల్లి పాండురంగనాథం,చోడా రమణయ్య, కొత్తిమీర ప్రేమ్ కుమార్, పాలేటి బాబురావు, తదితరులు పాల్గొన్నారు



# మొక్కలు నాటిన బిజెపి నేతలు




(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జూన్ 18)



మండలంలో వికసిత్ భారత్ సంకల్ప సభ నరేంద్ర మోడీ 11 సంవత్సరాల సుపరిపాలన కార్యక్రమాన్ని ఎస్సి మోర్చా జిల్లా అధ్యక్షులు పెరిక లక్ష్మణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, విద్యార్థులు అమ్మ కోసం ఒక మొక్క నాటాలని ఆయన తెలిపారు. అనంతరం స్థానిక జూనియర్ కళాశాల, ఉన్నత పాఠశాలలో బిజెపి నేతలు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా ఎస్సీ మోర్చా ఇంచార్జ్ పరుసు వెంకటేశ్వర్లు, ప్రకాశం జిల్లా మాజీ అధ్యక్షుడు ప్రస్తుత బాపట్ల ఇంచార్జ్ పి.కృష్ణారెడ్డి, నాగేంద్ర యాదవ్, అజయ్, శివకుమారి, ప్రసాదు, మండల అధ్యక్షుడు గోపి, తానికొండ సురేష్, మాదాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏవో లక్ష్మీనారాయణను కలిసిన బిజెపి నాయకుడు జీవీ రెడ్డి

(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, జూన్ 18)

మండల వ్యవసాయ అధికారి ఏవో లక్ష్మీనారాయణను బుధవారం బీజేవైఎం రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్, విజయవాడ జిల్లా ఇన్చార్జి జీవి రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా ఏవో లక్ష్మీనారాయణని దుశ్శాలువాతో బిజెపి నాయకులతో కలిసి సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయనతో పలు విషయాలు చర్చించారు, కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇస్తున్నటువంటి సబ్సిడీ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి అవగాహన కల్పించాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేసే విధంగా రైతాంగంలో ఉండాలని ఏవో లక్ష్మీనారాయణకి వివరించారు. దీనిలో భాగంగా వచ్చే వారంలో రైతులకు పీఎం కిసాన్ పథకం ద్వారా నరేంద్రమోడీ అర్హులైన రైతుల ఖాతాలో జమ చేయడం కూడా జరుగుతుందన్నారు. వ్యవసాయ అధికారులు కూడా కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలను అందజేయాలన్నారు. ఈ నేపథ్యంలో ఏవో లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నటువంటి పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లడం జరుగుతుందని దీంతో పాటుగా అర్హులైన ప్రతి ఒక్కరికి సబ్సిడీ పథకాలు అందజేయడం కూడా జరుగుతుందన్నారు. రైతులకు సంబంధించిన గ్రామస్థాయిలో ఏవైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకురావాలని వెంటనే వాటిని పరిష్కరిం చుకోవడానికి మార్గం చూపించడం జరుగుతుందని బీజేపీ నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెవైమ్ జిల్లా కార్యదర్శి రామకృష్ణ, బీజేపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# కొండారెడ్డికి వైఎస్సార్ సీపీ నేతల నివాళి



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జూన్ 18)

మండలంలోని చెరువు కొమ్ము పాలెం గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మాజీ డీలర్ జడ్డు కృష్ణారెడ్డి తండ్రి కొండారెడ్డి దశదిన కర్మకు జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు బుధవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా కొండారెడ్డి చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా కార్యాచరణ కార్యదర్శి కాటా మాధవరావు, మాజీ మండల కన్వీనర్ పల్లపోలు బాలకోటిరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల ఉపాధ్యక్షులు గడ్డం మాల్యాద్రి, వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గౌడ పేరు విజయ్ కుమార్ సర్పంచ్ అనుమోలు ప్రసాద్, జేసీఎస్ మాజీ మండల కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి, కంచర్ల రాము, చిడిపోతు రమేష్, మాదాల శ్రీను, దరిమడుగు కొండలరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఆన్సర్ షీట్స్ టాంపరింగ్ వ్యవహారం పై
# విజిలెన్స్ విచారణ చేయాలి

## వివేక జూనియర్ కళాశాల యాజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి
## జంబ్లింగ్ పరీక్షా విధానాన్నే ప్రశ్నార్ధకం చేసిన ట్యాంపరింగ్ వ్యవహారం
## డిమాండ్ చేసిన శ్రీ గాయత్రీ విద్యాసంస్థల ఛైర్మన్ రామకృష్ణ



**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జూన్ 18)**

కందుకూరులో ఇంటర్ ఆన్సర్ షీట్స్ టాంపరింగ్ వ్యవహారంపై విజిలెన్స్ విచారణ చేపట్టాలని శ్రీ గాయత్రి కాలేజ్ యాజమాన్యం డిమాండ్ చేసింది. బుధవారం కళాశాల ఆవరణలో శ్రీ గాయత్రీ విద్యాసంస్థల చైర్మన్ రామకృష్ణ డైరెక్టర్ భరద్వాజ్ తో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. తమ కళాశాలకు చెందిన మెరిట్ విద్యార్థులను దెబ్బతీసేందుకు శ్రీ వివేక జూనియర్ కళాశాల యాజమాన్యం దుర్మార్గమైన కుటిల యత్నాలు చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంటర్మీడియట్ బోర్డు చరిత్రలో కని విని ఎరుగని స్కామ్ కు శ్రీ వివేక జూనియర్ కళాశాల మేనేజ్మెంట్ తెగబడిందని ఆరోపించారు. గత మార్చి నెలలో శ్రీ వివేక కళాశాల సెంటర్లో జరిగిన ఇంటర్ పరీక్షల్లో గాయత్రీ కళాశాల విద్యార్థులు అవినాష్ బాబు, సాయి తేజస్విని ల ఆన్సర్ షీట్స్‌ను టాంపర్ చేశారని.. దానిని ధృవీకరించుకున్న ఇంటర్ బోర్డు సెక్రటరీ నష్టపోయిన మార్కులను కలిపి విద్యార్థులకు న్యాయం చేశారని కొనియాడారు. టాంపరింగ్ కు పాల్పడిన కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవడానికి రాష్ట్రస్థాయి అధికారులతో విచారణ జరిపారని అన్నారు. ఆ విచారణలో నివ్వెరపోయే నిజాలు వెలుగు చూశాయని అన్నారు. బోర్డు అనుమతి లేని ఓ షెడ్డులో బాధిత విద్యార్థులు పరీక్షలు రాసిన సంగతి బయటపడిందని అన్నారు. ఈ ట్యాంపరింగ్ వ్యవహారానికి సంబంధించి కీలకమైన ఆధారం కూడా బయటపడిందని అన్నారు. శ్రీ వివేక కాలేజ్ ఎగ్జామినేషన్ సెంటర్లో కీలకమైన అడిషనల్ చీఫ్ సూపరింటెండెంట్ గా ఆ కళాశాలకు చెందిన ప్రిన్సిపాల్ అబ్బూరి వెంకటేశ్వర్లు విధి నిర్వహణ చేయాల్సి ఉండగా కాలేజీ మేనేజ్మెంట్ దుర్బుద్ధితో షాహుల్ హమీద్ అనే ఓ ప్రైవేట్ వ్యక్తిని అబ్బూరి వెంకటేశ్వర్లు స్థానంలో నియమించిందని అన్నారు. బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ గుర్తింపు కూడా లేని ఒక ప్రైవేట్ వ్యక్తిని నిబంధనలకు విరుద్ధంగా అడిషనల్ చీఫ్ సూపరింటెండెంట్ గా ఎలా నియమిస్తారని రామకృష్ణ నిలదీశారు. ట్యాంపరింగ్ కి సంబంధించిన అసలైన కుట్ర ఇక్కడే జరిగిందని స్పష్టం చేశారు. అడిషనల్ చీఫ్ సూపరింటెండెంట్ గా తాను పనిచేసినట్లు షాహుల్ హమీద్ విచారణ అధికారి ముందు అంగీకరించి స్టేట్మెంట్ కూడా ఇచ్చారని తెలిపారు. ఈ వ్యవహారంతో శ్రీ వివేక కాలేజ్ మేనేజ్మెంట్ కుట్ర కోణం బట్టబయలైందని అన్నారు. రాష్ట్రస్థాయి అధికారిణి విచారణ జరిపి రెండు వారాలు గడిచినప్పటికీ అక్రమాలకు తెగబడ్డ శ్రీ వివేక కాలేజ్ మేనేజ్మెంట్ పై కఠినమైన చర్యలు ఎందుకు తీసుకోలేదని రామకృష్ణ ప్రశ్నించారు. విద్యార్థుల ఆన్సర్ షీట్స్ ట్యాంపరింగ్ జరిగిందని నిర్ధారణకు వచ్చిన ఇంటర్ బోర్డ్ సెక్రటరీ అప్పుడే క్రిమినల్ కేసులు నమోదు చేయమని ఆదేశించారని.. అయితే ఇంతవరకు క్రిమినల్ కేసు ఎందుకు నమోదు కాలేదని నిలదీశారు. జరిగిన ట్యాంపరింగ్ వ్యవహారం ఇంటర్ బోర్డు నిర్వహించే జంబ్లింగ్ పరీక్షా విధానాన్ని ప్రశ్నార్థకం చేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి అక్రమాలు జరిగినప్పుడు అధికారులు కఠినమైన చర్యలు తీసుకోకపోతే విద్యా వ్యవస్థకి తీరని కళంకం ఏర్పడుతుందని అన్నారు. ఇప్పటికైనా బోర్డు ఉన్నతాధికారులు, ప్రభుత్వం స్పందించి శ్రీ వివేక కళాశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, మొత్తం వ్యవహారంపై నిగ్గు తేల్చేందుకు విజిలెన్స్ విచారణ చేపట్టాలని రామకృష్ణ డిమాండ్ చేశారు. ట్యాంపరింగ్ వ్యవహారాన్ని బట్టబయలు చేసిన మీడియాపై శ్రీ వివేక కాలేజ్ మేనేజ్మెంట్ విమర్శలు చేయడంపై రామకృష్ణ మండిపడ్డారు. ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు అన్యాయం జరిగితే ఆ అక్రమాలను వెలుగులోకి తేవడం మీడియా హక్కు అని అన్నారు. అందులో ప్రత్యేకించి ప్రముఖ దినపత్రిక ఆంధ్రప్రభ సంచలన పరిశోధనాత్మక కథనాలు రాసిందని అభినందించారు. ట్యాంపరింగ్ వ్యవహారంలో కీలకమైన అడిషనల్ చీఫ్ సూపరింటెండెంట్ తదితర అంశాలపై నిజాలను ఆంధ్రప్రభ బట్టబయలు చేసిందని అన్నారు. శ్రీ వివేక కాలేజ్ అక్రమాల ముసుగును ఆంధ్రప్రభ బయట పెడితే ఆ కాలేజ్ మేనేజ్మెంట్ విషం కక్కుతున్నదని విమర్శించారు. దేశంలో జరిగిన అనేక కుంభకోణాలు పత్రికల కథనాల ద్వారానే వెలుగులోకి వచ్చాయని గుర్తు చేశారు. గతంలో మహారాష్ట్రలో జరిగిన సిమెంట్ కుంభకోణంలో అప్పటి ముఖ్యమంత్రి అంతులే రాజీనామా చేయాల్సి వచ్చింది అప్పటి ఇండియన్ ఎక్స్‌ప్రెస్ కథనం వల్లనే అన్నారు బోఫోర్స్ కుంభకోణాన్ని కూడా వెలుగులోకి తెచ్చింది ప్రముఖ ఆంగ్ల దినపత్రిక హిందూ అని గుర్తు చేశారు. సమాజంలో జరిగే అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తెచ్చే సామాజిక బాధ్యత పత్రికలపై ఉందని దానిని ప్రశ్నించడానికి శ్రీ వివేక కాలేజ్ మేనేజ్మెంట్ కి ఏమి హక్కు ఉందని మండిపడ్డారు.

## ఈవీఎం గోదామును పరిశీలించిన కలెక్టర్ జె వెంకట మురళి







**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జూన్ 18)**

ఈవీఎం గోదామును జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి పరిశీలించారు. త్రైమాసిక సాధారణ పరిశీలనలో భాగంగా ఈవీఎం గోదామును బుధవారం ఆయన తనిఖీ చేశారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటుచేసిన ఈవీఎం గోదాము భద్రతను పరిశీలించారు. గోదాములో నియోజకవర్గాల వారీగా ఈవీఎం, వివిపాట్స్ యంత్రాలను భద్రపరిచిన తీరును పరిశీలించారు. సీసీ కెమెరాల పనితీరు, భద్రత ఏర్పాట్లపై ఆయన ఆరా తీశారు. పోలీసుల భద్రత, సందర్శన దస్త్రాన్ని పరిశీలించారు. పోలీసుల నిరంతర నిఘా ఉండాలని ఆయన ఆదేశించారు. ఆయన వెంట జిల్లా రెవిన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్, బాపట్ల ఆర్డిఓ పి గ్లోరియా, బిజెపి నాయకులు రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు డి రవి, బిఎస్పీ నాయకులు జి రాజారావు, సీపీఎం నాయకులు కె శరత్, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు బాలాజీరెడ్డి, వైసీపీ నాయకులు ఐ మాల్యాద్రి, తహసీల్దార్ సలీమా, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు షేక్ షఫీ, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు వద్ద ఉన్న పొగాకు ప్రభుత్వం కొనుగోలు చేయాలి

## రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవివి ప్రసాద్ డిమాండ్



**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, జూన్ 18)**

నియోజకవర్గంలో రైతుల వద్ద ఉన్న పొగాకు ను ప్రభుత్వం మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవివి ప్రసాద్ అన్నారు. బుధవారం తహశీల్దార్ మంజునాథ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని యర్రగొండపాలెం, పుల్లలచెరువు, త్రిపురాంతకం, దోర్నాల, పెద్దారవీడు మండలాల్లోని రైతులు ఈ సంవత్సరం వైట్ బర్లీ, బ్లాక్ బర్లీ పొగాకు సాగు చేశారు. కంపెనీల వాళ్లు ముందు ప్రోత్సహించి రైతులు పంట చేతికి వచ్చిన తర్వాత మేము కొనుగోలు చేయలేము అని చేతులెత్తేసి రైతులను ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. రైతులు సాగు చేసే ముందు కొన్ని కంపెనీల వాళ్ళు ప్రతినిధుల ద్వారా బాండ్లు ఇచ్చారు. రైతులను పొగాకు సాగు చేయమని ప్రోత్సహించారు. కొన్నిచోట్ల రైతులకు అవసరమైన పట్టలు, పాకాలు ఇచ్చారన్నారు. ఇప్పుడు కంపెనీలు కొనుగోలు చేయడానికి ముందుకు రావడం లేదన్నారు. ఇంకా చాలా గ్రామాల్లో బేల్లు ఇళ్లలో పెట్టుకొని అమ్ముకోలేక నానా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కంపెనీల వాళ్ళు జాప్యం వల్ల పొగాకు బెల్లు కుళ్ళిపోయే పరిస్థితి ఉందన్నారు. వర్షాకాలంలో పొగాకు బేల్లు తడిచే అవకాశం ఉందన్నారు. ఈ ప్రాంతంలో ఉండే రైతులు ఈ పొగాకును గతంలో సాగు చేయలేదు. అందుకు ఆ పొగాకు బ్లాక్ బర్లీనా, వైట్ బర్లీనా అనే తేడా కూడా చాలామందికి రైతులకు తెలియదన్నారు. రైతుల వద్ద నిల్వ ఉన్న పొగాకును కంపెనీలు కొనాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పశ్చిమ ప్రాంతంలోని రైతాంగం గత ఖరీఫ్, రబీ సీజన్లో నల్లబర్లీ, తెల్లబర్లీ పొగాకు సాగు చేశారు. గత నాలుగు సంవత్సరాలుగా పొగాకు కు అధిక ధర పలుకుతుండటంతో ఈ సంవత్సరం విస్తారంగా సాగు చేశారు. కంపెనీల వారు రైతులు పండించిన పొగాకు ను సక్రమంగా కొనుగోలు చేయడం లేదన్నారు. రైతుల వద్దనే పొగాకు బేల్లు నిల్వ ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం మార్క్ ఫెడ్ ద్వారా రైతుల నుంచి పొగాకు కొనుగోలు చేయుటకు సిద్దమైందన్నారు. విధివిధానాలు రూపొందించింది ప్రణాళిక బద్ధంగా కొనుగోలు చేయాలని, తద్వారా గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. ఆయన వెంట రైతు సంఘం నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు టీసీహెచ్ చెన్నయ్య, రైతు సంఘం జిల్లా నాయకులు దేవండ్ల శ్రీనివాస్, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య, నియోజకవర్గ సహాయ కార్యదర్శి జి గురునాథం, సీపీఐ మండల కార్యదర్శి మన్నె సాంబశివరావు, సహాయ కార్యదర్శులు వెంకట శివయ్య, నక్కా తిరుపతయ్య, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# మాపై చేసిన ఆరోపణలు అవాస్తవం

## ఎస్ఐ నరసింహారావు

## మా హోంగార్డులు ఎలాంటి బెదిరింపులు చేయలేదు

**(షణ్ముఖ వెలుగు, కంభం, జూన్ 18)**

మండలంలోని రావిపాడు గ్రామంలో మంగళవారం రవి అనే యువకుడు ఆత్మహత్యాయత్నం చేసుకున్న విషయం అందరికి తెలిసిందే. ఇందులో భాగంగా కంభం ఎస్ఐ నరసింహారావు తెలిపిన వివరాలప్రకారం కంచు రవి యొక్క తల్లితండ్రులు పోలీసులపై చేసిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవం అని ఇరువురుని నచ్చుజెప్పే ప్రయత్నం చేసాము. కానీ ఎవరికి బెదిరింపులు చేయలేదని పైగా రవి, అభిషేక్ ఇద్దరు స్నేహితులు అని సెల్ ఫోన్ విషయంలో జరిగిన గొడవ కారణంగా పోలీస్ స్టేషన్ కి వచ్చారన్నారు. ఇద్దరిని సముదాయించి పంపించామని, తన సెల్ పగులగొట్టాడన్న విషయం, ఇద్దరు గొడవపడిన కారణంగా రవి ఆత్మహత్యయత్నం చేసుకోబోయాడని, ఇందులో ఎవరిని తాను కాని మా హోంగార్డులు కాని బెదిరింపులు చేయలేదన్నారు. ఇలాంటి ఆరోపణలు ఎవరూ నమ్మవద్దని కంభం ఎస్ఐ నరసింహారావు తెలిపారు.




## గోవా మద్యం కేసులలో ముద్దాయికి రూ.30 వేలు జరిమానా విధించిన తహశీల్దార్



**(షణ్ముఖ వెలుగు, కంభం, జూన్ 18)**

మండలంలోని చిన్న కంభం గ్రామానికి చెందిన నక్కా ప్రసాద్ ముద్దాయిని కంభం ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్ 5.11.2024 న కంభం తహసీల్దార్ కిరణ్ వద్ద బైండోవర్ చేశారు. అనంతరం సదరు వ్యక్తి మరలా గోవా మద్యం కేసులో పట్టుబడిన కారణంగా కంభం తహశీల్దార్ 25.5.2025న రూ.30,000లు జరిమానా విధించడం జరిగినది. అనంతరం ఆ వ్యక్తి రూ.15వేల రూపాయలు చెల్లించారు. మిగిలిన రూ.15,000లు చెల్లించవలసి ఉన్నది. ఈ సందర్భంగా ఇన్స్‌పెక్టర్ కొండారెడ్డి మాట్లాడుతూ ఎవరైనా ఇతర రాష్ట్రాలకు చెందిన మద్యం అక్రమంగా తరలించినా, అక్రమంగా మద్యం కలిగి ఉన్నా, అమ్మినా ప్రొహిబిషన్, ఎక్సైజ్ వారికి వెంటనే సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు.

## యోగాడే విజయంవంతం చేయండి

### ఆముదాల వలస నాయకులతో మార్కాపురం ఎమ్మెల్యే కందుల



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జూన్ 18)**

ఈ నెల 21వ తేదీన యోగ డే సందర్భంగా భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఆంధ్రప్రదేశ్





ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, వైజాగ్ విచ్చేసి యోగేంద్ర కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఈ నేపథ్యంలో యోగాడే ను విజయంవంతం చేయాలని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కోరారు. ఈ కార్యక్రమానికి జన సమీకరణ, ఇతర ఏర్పాట్లలో భాగంగా శ్రీకాకుళం జిల్లాలోని ఆముదాలవలస నియోజకవర్గానికి పర్యవేక్షకునలుగా నియమించారు. ఈ సందర్భంగా ఆముదాలవలస నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలతో ఆముదాలవలస మున్సిపల్ కార్యాలయంలో సమావేశం నిర్వహించి జన సమీకరణ ఏ రకంగా చేయాలి అనే విషయంలో పార్టీ క్యాడర్‌కు దిశానిర్దేశం చేశారు.

## షాదీ ఖానా నిర్మాణం పూర్తి చేయకపోవడం సిగ్గుచేటు



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జూన్ 18)**

మార్కాపురం పట్టణంలోని నడిబొడ్డులో ఉన్న షాదీ ఖానా నిర్మాణం ఇప్పటికీ పూర్తి కాకపోవడంపై కాంగ్రెస్ పార్టీ తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది. గత ప్రభుత్వాలు, ప్రస్తుత ప్రభుత్వం ఈ నిర్మాణాన్ని పూర్తిచేయకుండా నిర్లక్ష్యం వహించడంపై కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాట్లాడుతూ యమలీల సినిమాలో ఉన్న డైలాగ్‌నే గుర్తు వస్తుంది అని విమర్శించారు. చెల్లికి మళ్లీ మళ్లీ పెళ్లి అన్నట్టుగా ప్రతి ప్రభుత్వం కొత్తగా శంకుస్థాపన చేస్తూనే ఉంది కానీ పూర్తి చేయడం మాత్రం లేదు అని ఎద్దేవా చేశారు.

గతంలో మాజీ ఎమ్మెల్యే కేపీ కొండారెడ్డి హయాంలో షాదీ ఖానా నిర్మాణానికి శంకుస్థాపన జరగగా, తర్వాత వచ్చిన కందుల నారాయణరెడ్డి ప్రభుత్వం కూడా మరోసారి శంకుస్థాపన చేసి నిర్మాణాన్ని పూర్తి చేయలేదు. ఇటీవలి ప్రభుత్వంలో ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి కూడా ఇదే హామీ ఇచ్చి చర్యలు చేపట్టకపోవడం బాధాకరమని అన్నారు. పక్కనే ఉన్న టీటీడీ కళ్యాణ మండపం పూర్తయింది కానీ షాదీ ఖానా మాత్రం అర్ధాంతరంగా నిలిచిపోయింది. రూ.200 కోట్లు మంజూరు అయినా ఆ నిధులు ఎటు వెళ్లాయో ఎవరికీ తెలియదు. కేవలం పిల్లర్లు వేసి, స్లాబ్ వేసి నిర్మాణాన్ని వదిలేశారు అని తెలిపారు. ఇకపై కూటమి ప్రభుత్వం అయినా షాదీ ఖానాను పూర్తి చేయకపోతే, మైనార్టీ ముస్లింలు ఎమ్మెల్యే ఇంటిని ముట్టడించడానికి కూడా వెనకాడమని హెచ్చరించారు. షాదీ ఖానా నిర్మాణాన్ని పూర్తి చేసి, ముస్లిం సమాజానికి ఉపయోగపడే విధంగా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# విద్యార్థులకు యోగా క్లాసులు





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జూన్ 18)

జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా డే సందర్భంగా మండల కేంద్రమైన ఉలవపాడు జీవీఎస్ ఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులకు యోగ క్లాసులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే లక్ష్యం

## ఏవో ఆంజనేయులు నాయక్



(షణ్ముఖ వెలుగు, నూజెండ్ల, జూన్ 18)

వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే లక్ష్యంగా ప్రభుత్వం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహిస్తుందని దీనిని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని మండల



వ్యవసాయ అధికారి ఏ.ఆంజనేయులు నాయక్ తెలిపారు. బుధవారం మండలంలోని ఐనవోలు, ముక్కెళ్లపాడు రైతు సేవా కేంద్రాల వద్ద పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏవో మాట్లాడుతూ రైతులు విత్తన ఎంపిక, కొనుగోళ్లలో జాగ్రత్తలు పాటించాలని మరియు విత్తన కొనుగోలు సమయంలో తప్పనిసరిగా రసీదు తీసుకోవాలన్నారు. అందులో విత్తన రకం గురించి వివరాలు నమోదు చేశారో లేదో సరి చూసుకోవాలన్నారు. మండలంలో అన్ని రైతు సేవా కేంద్రాలలో 50 శాతం రాయితీ పై పచ్చిరొట్ట విత్తనాలు జీలుగా,జనుము, పిల్లిపేసర అందుబాటులో ఉన్నాయని రైతులందరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మండలంలో అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకమునకు సంబంధించి 10138 మంది లబ్ధిదారులు ఈకేవైసికి రాగా 9889 మందికి ఈకేవైసి పూర్తిచేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో యల్.ఎలీషా, గ్రామ వ్యవసాయ ఉద్యాన సహాయకులు మణికంఠ, మురళీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కందుకూరులో పోలీసుల అదుపులో వ్యభిచార ముఠా

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జూన్ 18)

కందుకూరు పట్టణంలోని ఉప్పుచెరువు వద్ద ఓ ఇంటిపై పోలీసుల దాడి చేసి వ్యభిచార ముఠా గుట్టును రట్టు చేశారు. వ్యభిచారం జరుగుతున్నట్టు 112 నంబర్‌కి స్థానికులు కాల్ చేయడంతో పోలీసుల సంఘటనా స్థలానికి చేరుకుని నిర్వాహకురాలితోపాటు ఇద్దరు మహిళలు, కమ్మవారిపాలెం గ్రామానికి చెందిన ఓ యువకుడును అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడ్డవారిపై పోలీసుల కేసు నమోదు చేశారు.

# పల్నాడు జిల్లా పర్యటన పేరుతో జగన్‌రెడ్డి అలజడి సృష్టించడానికి ప్రయత్నం

## కుట్ర రాజకీయం, విద్వేష రాజకీయమే జగన్‌రెడ్డి రాజకీయ నైజం
## మాచర్ల మాజీ మార్కెట్ యార్డు ఛైర్మన్ యాగంటి మల్లికార్జునరావు




(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, జూన్ 18)

క్రిమినల్స్, చరిత్ర హీనులకు మద్దతు ప్రకటించే నేత జగన్ జగన్‌లో రాజకీయ ఉన్మాదం కనిపిస్తోంది. శవ రాజకీయాలు చేస్తున్నది ఎవరో ప్రజలకు తెలుసు బెట్టింగులో డబ్బులు పోగొట్టుకుని నాగమల్లేశ్వరరావు గడ్డి మందుతాగి ఆత్మహత్య చేసుకున్నాడు. గత ప్రభుత్వ హయాంలో చనిపోతే ఇప్పుడు పరామర్శలు ఎందుకు. మేం ప్రజాహితం కోరుతాం. జగన్ చావుకు సంబరాలతో వెళ్తాడు. జగన్ స్వార్థ రాజకీయానికి ఓ నిండు ప్రాణం బలైంది. గాయపడిన వెంటనే ఆస్పత్రికి తీసుకెళ్తే సింగయ్య ప్రాణం నిలబడేది జగన్ కాన్వాయ్ వాహనం ఓ వృద్ధుడిని ఢీకొంటే కనీసం ఆపరా? జగన్‌రెడ్డివి మోసపూరిత పరామర్శలు, మోసపూరిత వాగ్దానాలు ఖాళీ అవుతున్న పార్టీని కాపాడుకునేందుకు జగన్ నాటకాలు నాగమల్లేశ్వరరావు చనిపోయిన ఏడాది తర్వాత రాజకీయ పరామర్శ చేపట్టడమేంటి? 175/175 అని బెట్టింగులు ఆడించాడు. వందల మంది వైసీపీ కార్యకర్తలని పొట్టన పెట్టుకున్నాడు. అతనే చంపేసి, తన హయాంలో జరిగిన బెట్టింగ్ అత్యహత్యలకు, ఇప్పుడు ఓదార్పు మొదలు పెట్టాడు. తప్పుడు సర్వే ఫలితాలు విడుదల చేయించి ఆశలు వదిలేసుకున్న వైసీపీ క్యాడర్‌ను రెచ్చగొట్టి నిండా ముంచేశాడు జగన్ మోహన్ రెడ్డి అని యాగంటి వెల్లడించారు. పల్నాడు ప్రజలు ఓడించి గుణపాఠం చెప్పిన మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి లో మార్పు లేదు. ఏ ముఖం పెట్టుకొని పల్నాడు జిల్లాలో జగన్ అడుగు పెడతారు. అభివృద్ధి వైపు దూసుకెళ్తూ ప్రశాంతతమైన వాతావరణంలో రాష్ట్రం ఉంది. అది చూసి జగన్ తట్టుకోలేకపోతున్నారు. అభివృద్ధి చెందుతున్న పల్నాడు ప్రాంతంలో వైసీపీ విషరాజకీయాలకు శ్రీకారం చుట్టింది. వైసిపి చర్యలను, ఆ పార్టీ నేతలు తీరును పల్నాడు ప్రజల అసహ్యించుకుంటున్నారు.

జగన్ నోటి వెంట వచ్చేవి అన్ని అసత్యాలు, అబద్దాలు తప్ప మరొకటి కాదు. కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలందరూ చాలా సంతోషంగా ఉన్నారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తుంది. ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న మంచి పనులు చూసి జగన్ ఓర్చుకోలేకపోతున్నారు. చంద్రబాబుకు వస్తున్న ఆదరణను జగన్ తట్టుకోలేక తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. గత ఎన్నికల్లోనే వైసిపి రాజకీయంగా పతనమైంది. ఉనికి కోసమే జగన్ ఆరాటం. జగన్ మోహన్‌రెడ్డి వల్ల చనిపోయినా నాగమల్లేశ్వరరావు కుటుంబ అప్పులు మొత్తం తీర్చాలని కోరారు. జగన్‌రెడ్డి పర్యటన వలన ఇద్దరు ప్రాణాలు బలి తీసుకున్న జగన్‌రెడ్డి చనిపోయిన వ్యక్తుల కుటుంబాలను పరామర్శించి ఒక్కొక్కరికి కోటి రూపాయలు నష్టపరిహారం అందించాలని యాగంటి మల్లికార్జునరావు డిమాండ్ చేశారు.

# గంజాయి విక్రయ ముఠా అరెస్ట్

## ఒంగోలు వన్ టౌన్ పోలీసుల దాడిలో ఐదు కేజీల గంజాయి స్వాధీనం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 18)

ఒంగోలు వన్ టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మత్తుపదార్థాల అక్రమ రవాణా, విక్రయాలపై సాంకేతిక సమాచారం ఆధారంగా పోలీసులు మంగళవారం సాయంత్రం సీతారాంపురం కొండమీద గల రామాలయం వద్ద ఆకస్మికంగా దాడి చేశారు. ఈ దాడిలో నాలుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి మొత్తం ఐదు కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నిందితులు గంజాయిని ఒరిస్సా రాష్ట్రం నుండి తెప్పించి, అక్రమంగా విక్రయించేందుకు ఒంగోలులోని సీతారాంపురం కొండమీదకు వచ్చారని పోలీసులు తెలిపారు. వారు గంజాయిని విడివిడిగా పంచుకునే క్రమంలో సరిగ్గా సమాచారం అందుకున్న ఒంగోలు వన్ టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వై నాగరాజు సారథ్యంలో ప్రత్యేక బృందం రైడ్ నిర్వహించి వారిని పట్టుకుంది. అరెస్టయిన నిందితుల వివరాలు ఇలా ఉన్నాయి. బాపట్ల జిల్లా చిన్నగంజాం గ్రామానికి చెందిన కుక్కల గోవర్ధన్‌రెడ్డి, ఒరిస్సా రాష్ట్రంలోని పాట్కూర గ్రామానికి చెందిన రాజేష్ నాయక్, ఒంగోలు బండ్లమిట్టకు చెందిన షేక్ ముజీర్, ఒరిస్సా రాష్ట్ర పూరీ జిల్లాలోని నాగపూర్ గ్రామానికి చెందిన మహేశ్వర్ మురుడీ. వారి వద్ద నుండి స్వాధీనం చేసుకున్న గంజాయి బరువు మొత్తం 5 కేజీలు కాగా, దాని విలువ సుమారు రూ.25,000గా ఉంది. నిందితులపై మత్తుపదార్థాల నిషేధ చట్టం ప్రకారం సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసి, క్రిమినల్ నంబర్ 97/2025గా నమోదు చేశారు.

ఈ విజయవంతమైన దాడి ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ.ఆర్. దామోదర్ ఆదేశాల మేరకు, ఒంగోలు డీఎస్పీ ఆర్ శ్రీనివాసరావు పర్యవేక్షణలో నిర్వహించబడింది. సీఐ వై. నాగరాజు, ఎస్సైలు సాంబశివరావు, సుబ్రహ్మణ్యం మరియు వారి సిబ్బంది సమర్థంగా పని చేసి నిందితులను పట్టుకున్నారు.

గంజాయి అక్రమ రవాణా, విక్రయాలను అరికట్టడంలో చూపిన చొరవకు జిల్లా ఎస్పీ పోలీసు అధికారులను అభినందించారు. ఈ చర్య ప్రజలను మత్తు పదార్థాల బానిసత్వం నుండి రక్షించేందుకు పోలీసుశాఖ కట్టుబాటుగా ఉన్నదని నిరూపిస్తోంది. విధి నిర్వహణలో గంజాయి అమ్ముతున్న వ్యక్తులను పట్టుకొని వారి వద్ద నుండి గంజాయిని స్వాధీనం పరుచుకోవడంలో ఒంగోలు వన్ టౌన్ సీఐ వై నాగరాజు, ఎస్ఐలు సుబ్రహ్మణ్యం, సాంబశివరావు, సిబ్బందిని జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ అభినందించారు.

# ఫిజియోథెరపీ సేవలను వినియోగించుకోవాలి



(షణ్ముఖ వెలుగు, నూజెండ్ల, జూన్ 18)

భవిత కేంద్రాల సేవలను మరియు ప్రతి బుధవారం జరిగే ఫిజియోథెరపీ సేవలను ప్రత్యేక అవసరాల పిల్లల తల్లితండ్రులు సద్వినియోగం చేసుకోవాలని నూజెండ్ల ఎంఇఓ ఎన్.రవిచంద్ర అన్నారు. మండలం లోని భవిత కేంద్రం నందు బుధవారం ఏర్పాటు చేసిన ఫిజియోథెరపీ శిబిరాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఇఓ మాట్లాడుతూ భవిత కేంద్రాల సేవలతో పిల్లల ఆరోగ్యం మెరుగుదలతో పాటు మానసిక వికాసం పెంపొందుతుంది అన్నారు. ఎడిహెచ్‌డి, ఆటిజం, మానసిక వైకల్యం, వినికిడి లోపం మరియు చలన వైకల్యం వంటి ప్రత్యేక అవసరాలు గల పిల్లలు భవిత కేంద్రం సేవలను వినియోగించుకోవాలని కోరారు. క్యాంప్‌లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీదేవి, ఫిజియోథెరపిస్ట్ స్వాతి, సహిత విద్య ఉపాధ్యాయులు రంగారావు, యలమందరావు పాల్గొన్నారు.

# తల్లికి వందనం లబ్ధిదారులతో ముచ్చటించిన కందుల వసంత లక్ష్మీ



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జూన్ 18)

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సతీమణి కందుల వసంత లక్ష్మి పట్టణంలోని 13వ వార్డులో తల్లికి వందనం లబ్ధిదారులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో కుటుంబంలో ఒక్కరికి మాత్రమే అమ్మబడి వచ్చేదని ఇప్పుడు తల్లికి వందనం పథకంలో కుటుంబంలో ఎంతమంది విద్యార్థులు ఉన్న అందరికీ తల్లికి వందనం పథకం ద్వారా విద్యార్థుల తల్లుల అకౌంట్లో డబ్బు జమ చేయడం జరిగిందని ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డికి తమ కృతజ్ఞతలు తెలియజేశారు. ముందుగా వార్డులో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఫ్లెక్సీకి మహిళలు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వార్డులో మహిళలు కేకను కట్ చేసి తమ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు తెలుగుదేశం నాయకులు, మహిళలు, తల్లికి వందనం లబ్ధిదారులు పాల్గొన్నారు.






On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com